కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 19, మే 2025 | 16 పేజీలు

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మెగా జాబ్ మేళా



16లో

# నకిలీ విత్తనాలు, ఎరువులపై నిఘా

2లో..



- నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్
- తనిఖీలు చేయనున్న టాస్క్ ఫోర్స్
- రాష్ట్ర సరిహద్దుల్లో గట్టి నిఘా
- జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాల కేటాయింపు
- రాయితీపై విత్తనాల సరఫరాకు ధరల నిర్ణయం

## అక్రమ దందాపై అప్రమత్తం

వానాకాలం సీజన్ కొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈనెల 27న ఋతుపవనాలు రాష్ట్రాన్ని తాకుతాయని జూన్ 12 నాటికి రాష్ట్రమంతా రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ఈసారి తొందరగానే రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే అక్కడక్కడ అకాల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. వాతావరణం చల్లబడుతూ వస్తుంది. దీంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ పనులకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకొని అదునులో వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించే దిశగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త

## వ్యాపారులకు, రైతులకు సౌకర్యాలు కల్పిస్తాం



16లో

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
సిరిసిల్లలో మానేరు రైతు బజార్ జిల్లా గ్రంథాలయం పరిశీలన









# నకిలీ విత్తనాలు, ఎరువులపై నిఘా

**అక్రమ దందాపై అప్రమత్తం**

**నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్**

**తనిఖీలు చేయనున్న టాస్క్ ఫోర్స్**

**రాష్ట్ర సరిహద్దుల్లో గట్టి నిఘా**

**జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాల కేటాయింపు**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** వానాకాలం సీజన్ కొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈనెల 27న ఋతుపవనాలు రాష్ట్రాన్ని తాకుతాయని జూన్ 12 నాటికి రాష్ట్రమంతా రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ఈసారి తొందరగానే రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే అక్కడక్కడ అకాల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. వాతావరణం చల్లబడుతూ వస్తుంది. దీంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ పనులకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకొని అదునులో వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించే దిశగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా వానాకాలం పంటల సాగు వివరాలను సిద్ధం చేసుకున్నారు. ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు ఈ వానాకాలంలో సాగు చేస్తారో కార్యాచరణను రూపొందించారు. అందుకు అనుగుణంగానే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టారు. సీజన్ ప్రారంభమైందంటే మార్కెట్లోకి నకిలీ విత్తనాలు దర్శనమిస్తుంటాయి. ప్రతి సంవత్సరం ఈ తంతు జరుగుతూనే ఉంది. అక్కడక్కడ నకిలీ విత్తనాలు పట్టుబడటం కేసులు నమోదు చేయడం జరుగుతూ వస్తుంది. వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు కమిటీగా ఏర్పడి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం సర్వసాధారణం. విత్తనాలను అమ్మే దుకాణాలను సైతం సందర్శించి తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు అమ్మకుండా అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖ ఉన్నత అధికారులతో ఎరువులు, విత్తనాలపై సమీక్ష సమావేశం హైదరాబాదులో నిర్వహించి పలు సూచనలు చేశారు. నకిలీ ఎరువులు విత్తనాలు విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు ఎరువులపై నిఘా పెట్టారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ కమిటీగా ఏర్పడి దాడులు నిర్వహించనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా కట్టుదిట్టం చేయనున్నారు. పక్క రాష్ట్రాల నుండి తెలంగాణలోకి నకిలీ విత్తనాలు ఎరువులు రాకుండా ఉండేందుకు నియంత్రణ చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి అన్ని కంపెనీల విత్తనాలు ఎరువులు సరిపడా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొరత లేకుండా రైతుల నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఇక రైతులతో, ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశాలు నిర్వహించి నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో అవగాహన కల్పించనున్నారు. నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని ప్యాకెట్లు తప్ప విడి విత్తనాలు కొనవద్దని విత్తనాలను కొనుగోలు చేసుకున్నప్పుడు దుకాణదారుల నుండి రసీదులు తప్పకుండా తీసుకోవాలని పంట సమయం ముగిసేంతవరకు ఖాళీ ప్యాకెట్లను భద్రపరుచుకోవాలని

ఈ సమావేశాల్లో రైతులకు అధికారులు సూచించనున్నారు. రైతు వేదికలలో సమావేశాలు రైతులతో ఏర్పాటుచేసి వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాల విషయంలో తగిన సూచనలు సలహాలు ఇవ్వనున్నారు. కల్తీ విత్తనాలను ఎవరు అమ్ముతున్నారు, ఎక్కడ నిల్వలు ఉన్నాయి తదితర వివరాలను అధికారులు సేకరించి సమాచారాన్ని తెలుసుకొని దాడులు జరిపి పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ఆదేశించడంతో అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు. రైతు భరోసా పథకం అమలులో భాగంగా ఈ వానాకాలం ఎన్ని నిధులు అవసరము అధికారులు నివేదికలను తయారు చేస్తున్నారు. ఎంతమంది రైతులకు అర్హత ఉంది, ఎన్ని నిధులు కేటాయించాలి తదితర వివరాల సేకరణలో అధికారులు నిమగ్నమయ్యారు. పంటల బీమా పథకం కూడా సక్రమంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో ఉక్కు పాదం మోపేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. వ్యవసాయ శాఖ అధికారుల అనుమతితో అమ్మాలి. నిబంధనలను అతిక్రమించి అమ్మితే చర్యలు చట్టపరంగా తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీలు వెనకాడవు. ఇది ఇలా ఉండగా వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభంలో భాగంగా పలుచోట్ల రైతులు దుక్కులు దున్నటం ప్రారంభించారు. ముందుగా జీలుగు విత్తనాలు వ్యవసాయ భూముల్లో చల్లుతారు. జిల్లా వ్యాప్తంగా జీలుగు విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు కేటాయించారు.

రైతులకు పంపిణీ చేయాల్సి ఉంది. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ముందుగా రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. జీలుగు విత్తనాలను ఇప్పటికే పంజాబ్, ఢిల్లీ, హర్యాన రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్నారు. విత్తనాభివృద్ధి సంస్థ ఈ విత్తనాలను జిల్లాలోని అన్ని మండలాలకు పంపిణీ చేయనున్నారు. పచ్చి రొట్టె విత్తనాలను 50 శాతం రాయితీ పై సరఫరా చేస్తారు. రైతులు విపరీతంగా యూరియా వాడుతుండడంతో వినియోగం తగ్గించేందుకు గాను ప్రభుత్వము రాయితీపై పచ్చి రొట్టె విత్తనాలను అందజేస్తుంది. ఎకరంలో పది నుంచి 15 కేజీలు చల్లాల్సి ఉంటుంది. నెల రోజుల వ్యవధిలో ఏపుగా ఎదుగుతుంది. పూత దశకు రాగానే రైతులు పొలంలో కలియ దున్నుతారు. అనంతరము పాస్పేరను చల్లితే మొక్కలు పూర్తిగా కూలిపోయి ఎకరాకు 10 క్వింటాళ్ల పచ్చి రొట్టె తయారవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. విత్తనాలకు ప్రభుత్వము ధరలను కూడా నిర్ణయించింది. 30 కేజీల జీలుగు సంచి అసలు ధర 4,275 రూపాయలు. రాయితీ 2,137 రూపాయలు. రైతు చెల్లించాల్సింది 2,137 రూపాయలు. జనుము 40 కేజీల సంచి 5,020 రూపాయలు అసలు ధర. 50 శాతం సబ్సిడీపై 2510 రూపాయలు రైతులు చెల్లిస్తే సరిపోతుంది. పిల్లి పెసర 20 కేజీల సంచి 4,110 రూపాయలు అసలు ధర. 50 శాతం సబ్సిడీపై 2,055 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. ఇక వరి విత్తనాలను కూడా అందుబాటులో ఉంచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ధరలను నిర్ణయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదునులోనే విత్తనాలను సరఫరా చేసి సకాలంలో వ్యవసాయ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు.

# అధికారులే... ఇసుకాసూరులు..?

**నెల్లికుదురు,మే 18, ప్రభాతవార్త**

మండలంలో ఇసుక వ్యాపారం రోజురోజుకు జోరందుకుంటుంది.ప్రస్తుతం మే నెల ఎండాకాలం కావడంతో ఆకేరువాగులో నీరు పూర్తిగా తగ్గిపోవడం తో కంటికింపైన, చూడగానే ఆకట్టుకునే సన్నని ఇసుక లభిస్తుండటంతో, మండుటెండలను సైతం ఇసుకాసూరులు లెక్కచేయడం లేదు. వానపడితే వాగులోకి నీరొస్తుంది, ఇదే అదును ఇప్పుడే దండుకోవాలనే అనే అలోచన తో ఇసుకాసూరులు రెచ్చిపోతున్నారు. అక్రమ ఇసుకను తరలించడంతో మాకు మేమే సాటి అనే రీతిలో ట్రాక్టర్లు పరిమితికి మించిన వేగాలతో రోడ్డునెక్కుతున్నాయి,ఈ మద్య కాలంలో నడి భస్టాండ్ నుండి ఇసుకకు పర్మీషన్ తీసుకుకున్నాం,మమ్మల్ని అడిగే వారెవ్వరు అనే రీతిలో పోలీస్‌స్టేషన్ ముందునుండి పోతున్నా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.అక్రమ ఇసుకను ఇంత భయం లేకుండా రవాణా చేస్తున్నా ట్రాక్టర్లకు పర్మీషన్ ఇస్తున్నదేవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ? అధికారులు ఒకే అంటే ఆకేరువాగునంతా దోచుకున్నా ఉన్నతాధికారులకు పట్టదా అని జనం అడుగుతున్నారు.ఇక రెవిన్యు అధికారులు మాత్రం తాము తక్కువేమి కాదన్నట్లుగా పట్టుకునేది మేమే,వచ్చేది మావారే అన్నట్లుగా ట్రాక్టర్ యజమానులతో కిందిస్థాయి సిబ్బంది నడిపే మద్యవర్తిత్వంతో యదేచ్ఛగా ఇసుక రవాణా చేసుకోవడానికి ఊతం ఇస్తున్నారని బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.రెవిన్యుకు చెందిన కిందిస్థాయి సిబ్బంది ఒక్కరు ఏకంగా కొన్ని ట్రాక్టర్లను దత్తత తీసుకుని వారికి సమాచారం ఇస్తు,వచ్చే పోయే కదలికలను తెలుపుతూ ఇసుక వ్యాపారం చేస్తున్నారని వదందులు వస్తన్నాయని,ఈ మద్య కాలంలో దత్తత తీసుకుని ఇసుక ట్రాక్టర్లను నడిపిస్తున్న అకిందిస్థాయి సిబ్బందిని రెడ్ హాండెండ్‌గా దొరకపడుతామని పలువురు హెచ్చరిస్తున్నారు.ఇసుక దందా నడిపించేదంతా ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకోవడానికి పొయ్యే అసిబ్బం దే అక్రమ ఇసుక ఆజ్యం పోస్తూ తద్వార ఉన్నతాధికారులను ఇసుక మత్తులో దించుతున్నారని,దీనితో ఇసుక సూరులకు అదురు బెదురు లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటివరకు మండలంలోని ఆకేరువాగుల వద్ద ఎన్నిట్రాక్టర్లు పట్టుకున్నారు,ఎన్ని ట్రాక్టర్లకు జరిమాన విధించారని ప్రజలు అడుగుతున్నారు. ఆకేరువాగు నుండి ఇసుకను తరలి స్తున్నారని ఎవ్వరైన ప్రజలు సమాచారం ఇస్తే సంబందిత శాఖకు చెందిన కిందిస్థాయి సిబ్బంది సమాచారం ఇచ్చిన వ్యక్తిని అవుతలి వ్యక్తి తెలియ చేస్తున్నారని ప్రజలు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో ట్రాక్టర్లను జనం కోసం పట్టుకుని,మనికోసం విడిచిపెడ్తు,ఎవ్వరు లేరని,ఏట్రాక్టర్లు ఆసుకను తరలించలేదని బుకాయిస్తున్నారని ఇందువల్లనే అధికారులకు కాసుల పంటగా 'ఇసుక వ్యాపారం' మారగా, ఇసుకాసూ రులకు మాత్రం ఇంకెందుకు బయం ఉంటుందని ప్రజలు కన్నెర్ర చేస్తున్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క)



**ములుగు, మే 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం లో తొలిసారిగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో డేటా ప్రో సంస్థ ట్రైనింగ్ పార్టనర్ గా ములుగు జిల్లా జగ్గన్నపేటలోని మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఆదివారం జిల్లాలోని జగ్గన్నపేట గ్రామంలో ఈ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కూచన శిరీష అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డా. దనసరి అనసూయ (సీతక్క) జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర తో కలిసి రిబ్బన్ కత్తిరించి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కూచన శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా జిల్లాలో మహిళా ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం కోసం నిర్వహించినటువంటి వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు. అనంతరం మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపించేలా రాష్ట్రం లోనే ఎక్కడా లేని విధంగా, తొలి సారి మన ములుగు జిల్లాలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆర్థిక సౌజన్యంతో (నిధులతో), డేటా ప్రో సంస్థ ట్రైనింగ్ పార్టనర్ గా రూపొందించిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 175 మంది మహిళలకు ఒక్కొక్కరికీ రూ.లు 15,000 చొప్పున మొత్తం 175 మందికి రూ.లు 26,25,000/ కేటాయించడం జరిగిందని, 30 రోజుల పాటు ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ సమాజంలో ఒకప్పుడు మహిళలపై ఉన్న వివక్ష నేడు లేదని, అందరూ సమానంగా ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ కుటుంబ నిర్వహణలో పురుషులతో సమానంగా స్త్రీలు కూడా భాగమవుతున్నారని అన్నారు. ప్రభుత్వం కూడా మహిళల అభ్యున్నతికోసం ఎన్నో కార్యక్రమాలను తీసుకువస్తున్నాయని, తమలోని సామర్థ్యాలు ఏంటి అనేది మహిళలు ఆలోచించుకొని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ఉన్నతంగా ఎదగాలని సూచించారు. మంత్రివర్యులు ప్రత్యేక చొరవతో అనేక కార్యక్రమాలను మొట్టమొదటిసారిగా మన ములుగు జిల్లాలో నిర్వహించుకుంటున్నా మన్నారు. అనంతరం మంత్రి వర్యులు డా. దనసరి అనసూయ (సీతక్క) ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.., ఇల్లాలి అక్షరాస్యత ఇంటికి వెలుగు అని, ఇల్లాలి "ఆర్థిక అక్షరాస్యత ఈ దేశానికే వెలుగు" అని ప్రగాఢంగా నమ్మిన మన ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో, మహిళలు ఆర్థిక స్వావలంబనతో ఎదిగేలా చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభున్నత్వ ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో స్త్రీని ఇంటి మహా లక్ష్మిగా భావించడం జరుగుతుందని, అందులో భాగంగానే మన ప్రజా ప్రభుత్వం మహా లక్ష్మి ఉచిత బస్సు పథకం తీసుకు రావడం జరిగిందని అన్నారు. అన్ని విషయాల్లో మహిళలు కూడా భాగస్వామ్యం వహించేలా వంటింటి నుండి వారి అడుగు బయటకు పడేలా ఒక గుణాత్మకమైన మార్పును తీసుకు వచ్చిందని అన్నారు. మన తెలంగాణా ప్రభుత్వం ఆ కోణంలోనే ఆలోచించి మహిళలకు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో బస్సులు కొనుగోలు చేసి తెలంగాణా ఆర్టీసీ కి అద్దెకివ్వడం ద్వారా వారిని ఓనర్లుగా తీర్చిదిదడం జరుగుతుందని ఇలా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుందని అన్నారు.ప్రభుత్వం ద్వారా అందించే ఇందిరమ్మ ఇండ్లు కావచ్చు మరేదైనా ఇతర సంక్షేమ పథకాలు అన్నీ ఇంటి ఆడబిడ్డ పేరు మీదనే మంజూరు చేస్తూ తెలంగాణా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని తెలిపారు. మహిళా సాధికారత కేంద్రం మరియు డేటా ప్రో సంస్థ ల ఆధ్వర్యంలో ప్రారంభించుకున్న ఈ శిక్షణ ద్వారా మీరంతా స్వయం ఉపాధి వైపు అడిగేయాలని, మీరు ఇప్పుడు వేసే ఈ తొలి అడుగులే ఓ మహా వ్యాపార సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసేలా ముందుకు తీసుకు వెళతాయని, కాకపోతే దానికి తగిన ఓర్పు, పట్టుదల, అంకిత భావం, ముఖ్యంగా కుటుంబం నుండి ప్రోత్సాహం అవసరం అని ఈ శిక్షణకు వచ్చిన మహిళలకు సూచించారు. అనంతరం ఈ శిక్షణలో పాల్గొనబోతున్న అక్కా చెల్లెల్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రమాదేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, సఖి సెంటర్ అడ్మిన్ లావణ్య, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నరేష్ మరియు వివిధ విభాగాల సిబ్బంది, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, డేటా ప్రో సంస్థ సిబ్బంది, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సిబ్బంది, శిక్షణకు విచ్చేసిన గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో చల్మెడ

చందుర్తి మే 18 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో బుధవారం జరిగిన నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి ఎస్సై సిర్రం తిరుపతి రచన వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చేల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, అలాగే మండలంలో రామన్నపేట గ్రామానికి చెందిన బూర్ల మల్లేశం లావణ్య కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు, చెల్మెడ వెంట మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్ రావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిలుక పెంటయ్య, ఈర్లపల్లి రాజు, ఏనుగుల శ్రీనివాస్, బత్తుల కమలాకర్, కేంద గంగాధర్, దుమ్ము అంజయ్య, ఇస్మాయిల్, పోతరాజు నగేష్, పోతరాజు తిరుపతి, తిప్పని రాజయ్య, అజయ్, ఏరెడ్డి రాజిరెడ్డి, బొడ్డు రాజేశం, గబ్బర్ సింగ్, గెంటె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2008-09లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఏకం అయ్యారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాము చదువుకున్న తరగతి గదులను సందర్శించారు. ఈ సందర్భంగా అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట పాటతో ఆనందంగా గడిపారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

కోనరావుపేట, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలంలోని కనగర్తి శివారులో గల కనకదుర్గ రైస్‌మిల్ వద్ద స్వామిదాస్ అనే వ్యక్తికి చెందిన ఆవు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. దీంతో తనకు 50వేల వరకు నష్టం జరిగిందని రైతు రోధిస్తూ విలపించాడు. తనకు ప్రభుత్వ పరహారంగా సహాయం అందించాలని ఈ సందర్భంగా బాధిత రైతు కోరాడు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రమైన శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం (భానువాసరే ) సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు మన హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. సూర్యుడు నవగ్రహాలలో ప్రముఖ గ్రహంగా భావించబడతాడు. ఆయనను ప్రకాశానికి, ఆరోగ్యానికి, విజ్ఞానానికి, పితృబలానికి ప్రాతినిధ్యంగా పరిగణిస్తారు. సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారు యింతంటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. అని ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ !!చైర్మెన్ డాక్టర్ వద్ద గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోద్నాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, ప్రధాన కార్యదర్శి వద్ద గట్ట శంకర్, ధర్మకర్తల భారతల సాగర్, దేవదాస్, రాజేష్, అర్చకులు చిలక ముక్కు నాగరాజు. భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డకు అండగా నిలిచి వివాహ కార్యక్రమనికి ఆర్థిక సహాయమును అందించిన శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి వారి ఆధ్వర్యములో సేవా కార్యక్రమములో భాగముగా ఆడపిల్లల పెండ్లి విషయములో నిరుపేద తల్లిదండ్రులకు అండగా నిలిచి వివాహ కార్యక్రమములో కొంత ఆర్థిక సహాయమును అందించుటకై ఈ స్వచ్ఛంద సేవాసంస్థను నెలకొల్పినాము. ఇట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా నిన్న నిరుపేద కుటుంబానికి చెందిన. మచ్చ రవి లత కనిష్ఠ పుత్రిక రూపిని వివాహం చేస్తున్నందున శ్రీ భక్త మార్కండేయ. యువజన స్వచ్ఛంద సేవా సమితి జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ కొత్త ప్రతాప్ సంధ్యారాణి గార్ల ఆర్థిక సహాయంతో అమ్మాయి వివాహానకు ముఖ్య వస్తువులైన బంగారు మంగళసూత్రం వెండి మట్టెలు పెళ్లి చీర సేవా సమితి ద్వారా పదిహేనువేలు ఆర్థిక సహాయం అందచేయడం. జరిగింది ఇట్టి. సేవకార్యక్రమంలో. పద్మశాలి సేవా సంఘం. అధ్యక్షులు భోగ గంగాధర్, కోశాధికారి కొక్కుల ప్రభాకర్, మల్యాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు శ్రీ బోడ గోవర్ధన్ గారు మరియు సేవా సమితి గౌరవ సలహా సభ్యులు. వడ్డేపల్లి రాజ నరసయ్య, శ్రీ భక్త మార్కండేయ. యువజన స్వచ్ఛంద సేవాసమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు. కొక్కుల సుదర్శన్. అనుమల్ల శ్రీనివాస్, ఆకుబత్తిని శ్రీనివాస్, మానపురి శ్రీనివాస్ ,కోమకుల సుదర్శన్, వేముల శంకర్, డైరెక్టర్ పద్మశాలి సేవా సంఘం, జోగ మల్లేశం, మాచర్ల శంకర్, భోగ రాజేశం తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## బండపల్లిలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

చందుర్తి మే 18 ప్రభాతవార్త:





చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కొండ ముత్తయ్య గౌడ్ (65) అనే వ్యక్తి శనివారం అర్ధ రాత్రి ఇంట్లో బిల్డింగ్ మెట్ల పైన పిల్లర్ రాడ్‌కు తాడుతో ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు, ముత్తయ్య గత కొద్ది సంవత్సరాలుగా అనారోగ్యం. కంటి చూపుతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనారోగ్య సమస్యతోనే ముత్తయ్య ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్ఐ అంజయ్య తెలిపారు, మృతుడి భార్య భాగ్యవ్వ అనారోగ్యంతో పది సంవత్సరాల క్రితం మృతి చెందింది, మృతుడి చిన్న కుమారుడు మధు నాలుగు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు.పెద్ద కుమారుడు మధు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం సౌదీ వెళ్ళాడు.

## నాలుగు లీటర్ల నాటు సారాయి పట్టివేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అక్రమంగా రవాణా చేస్తున్న గుడుంబాను పెద్దపల్లి ఎక్సైజ్ సిఐ నాగేశ్వర్ రావు, ఎస్ఐ జీవన్ రెడ్డి, సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. శనివారం రాత్రి రూట్ వాచ్ చేస్తుండగా జూలపల్లి శివారులో గుడుంబా రవాణా చేస్తున్న వాహనాన్ని గమనించి పట్టుకున్నారు. ఆ వాహనంలో తనిఖీలు చేయగా 4 లీటర్ల నాటు సారాయి లభ్యమైనట్లు తెలిపారు. నాటు సారాయిని అక్రమంగా తరలిస్తున్న ధర్మారం మండలం ఖమ్మరిఖానపేట తండాకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుకున్న వారిలో కానిస్టేబుల్స్ ఎ.కృష్ణ, ఎ.వనిత, కె.సంతోష్, శ్రీనాథ్ సిబ్బంది ఉన్నారు.

## వ్యక్తిగత కక్షలతో గ్రామస్తునిపై కాంగ్రెస్ నేత దాడి

### - సీసీ ఫుటేజీతో కాంగ్రెస్ నేత నిర్వాకం వైరల్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో వ్యక్తిగత కక్షలతో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పై అధికార పార్టీ కి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు దాడికి దిగిన సంఘటన చోటుచేసుకుంది. గతంలో ఆ వ్యక్తికి ఇంది రమ్మ ఇల్లు మంజూరు అవడంతో తనకు చెప్ప కుండా ఇల్లు ముగ్గు పోసా రని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదా రులతో గ్రామ శాఖ అధ్యక్షుడు గొడవకు దిగాడు. గ్రామంలో నలుగురు సమక్షంలో పంచాయితీ నిర్వహించుకొని మాట్లాడి ఒకరి జోలికి మరొకరు వెళ్లకుండా ఒప్పందం కుదుర్చుకున్నారు.కాగా శనివారం రాత్రి దుకాణం వద్ద ఉన్న ఆ వ్యక్తిపై ఉద్దేశపూర్వకంగా పాత కక్షలు మనసులో పెట్టుకొని బూతు కాలుతో తన్నిన సిసి ఫుటేజ్ వీడియోలు బయటకు రావడంతో వైరల్ గా మారింది. తంగళ్ళపల్లి మండలంలో రాళ్లపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించడంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పైలెట్ ప్రాజెక్టు చేపట్టింది.ఆ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఏది చేయాలన్నా గ్రామ శాఖ అధ్యక్షుని పర్మిషన్ ఉండాల్సిందే నంటూ హుకుం జారీ చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.లేదంటే లబ్దిదారులను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అతని ఆగడాలు రోజు,రోజుకు మితిమీరుతున్నాయని గ్రామస్తులు వెల్లడించారు.ఇతనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. కోరుట్ల పట్టణంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి పెన్షనర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ రిటైర్మెంట్ పొంది పది మాసాలు దాటినా విరమణ ప్రయోజనాలు అందక పోవడంతో ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల వివాహాలు, ఇంటి నిర్మాణం తదితర అవసరాల కోసం సతమతమవుతున్న పరిస్థితి ఉందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్య సేవలు అందడం లేదని, పెండింగులో ఉన్న డి.ఏ.లతో పాటు పీఆర్సీ సత్వరం మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో టి.పి.సి.ఎ.జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్, కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి .సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ మండలాల పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయానికి విరాళం అందజేత

భీమారం, ప్రభాతవార్త :



మండలంలోని ఈదులలింగంపేట గ్రామంలో ముదిరాజు సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి పెద్దమ్మ ఆలయాన్ని సందర్శించి గర్భ గుడి , మండపంలో మార్బుల్ టైల్స్ కి అయ్యే ఖర్చు రూ. 30వేలు విరాళంగా అందజేశారు. అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు దోసెలు ఫౌండేషన్ చైర్మన్ సింగిరెడ్డి నరేష్ రెడ్డిని అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజి రెడ్డి, పార్టీ మండల ఉప అధ్యక్షులు పుప్పాల కొమురయ్య, తాజా మాజీ సర్పంచ్ వంగ వెంకటేశం, ఎర్రల రాజేష్ , సంఘం అధ్యక్షులు జవ్వాజి రాజేందర్, రణవేణి శంకర్, నిమ్మల రాములు, శంకర్,రాజశేఖర్,బక్కన్న, చిన్న నర్సయ్య, సత్తన్న సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర సాయ మంత్రి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త :



ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో ఆదివారం జరిగిన నవీన్ శ్రీలేఖ వివాహ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం స్థానిక బీజేపీ నాయకులు , కార్యకర్తలతో ముచ్చటించారు. ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న మండల కేంద్రానికి చెందిన వీర సైనికుడు అంతటి అనిల్ కుమార్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైనిక సత్తా ప్రపంచానికి తెలియజేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ దాని వ్యూహాత్మక లక్ష్యాలను అధిగమించి, ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేయడం, సైనిక ఆధిపత్యాన్ని ప్రదర్శించడం,నిరోధాన్ని పునరుద్ధరించడం అనేది కొత్త జాతీయ భద్రతా సిద్ధాంతాన్ని ఆవిష్కరించడమేనన్నారు. పాకిస్తాన్ ఎయిర్ బేస్‌లపై బ్రహ్మోస్ క్షిపణుల వర్షంతో భీతిల్లిన పాక్ మూడు రోజుల్లోనే కాళ్లబేరానికి వచ్చిందన్నారు. గత పదేళ్లలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగిందని, ప్రస్తుత కేటాయింపులు మొత్తం కేంద్ర బడ్జెట్‌లో 13.45 శాతం వాటాను కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశం మొత్తం ఏకమై ప్రశంసలు తెలియజేశారన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన గోపి, సొల్లు అజయ్ వర్మ,భూమల్ల అనిల్, నాగసముద్రాల సంతోష్, అన్నాడిదాస్ వేణు, మ్యాకల మల్లేశం, బాల్‌రెడ్డి, బత్తినిసాయిగౌడ్,పినకాసిఅనిల్,చిమ్మనిగొట్టుశ్రీనివాస్,పందుగ నరేష్,వజ్జేపల్లి శ్రీకాంత్, బత్తిని స్వామి, గుంటి మహేష్,కాల్వపల్లి రవీందర్, పల్లె సాయిప్రసాద్, సామ సంతోష్,చింతలపల్లి రవీందర్ రెడ్డి లు పాల్గొన్నారు .

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా

కోరుట్ల, ప్రభాతవార్త :



కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 తేదీకి వాయిదా వేసినట్టు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు చింత భూమేశ్వర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి చౌదరిలు తెలిపారు. ఆదివారం స్థానిక సి ప్రభాకర్ భవన్ లో కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గాం లో 26 మంది అమాయకులను ఉగ్రవాదులు దాడి చేసి బలి తీసుకున్న సంఘటన తర్వాత జరుగుతున్న రాజకీయ పరిణామాలను, భారత సాయుధ దళాల పోరాట చర్యల పట్ల ఈ సమ్మె వాయిదా వేసినట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు అమలు చేయుటకు, నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని సమ్మె పిలుపు సన్నాలు చేస్తున్న సందర్భంలో యజమాన్యులకు ప్రభుత్వాలకు నోటీసులు ఇవ్వటం జరిగిందని, తిరిగి ఈ సమ్మె జూలై 9న నిర్వహించుటకు తీర్మానించామన్నారు. కేంద్ర ప్రభుత్వం పాలక పార్టీలు పార్లమెంట్ మంత్రులు సభ్యులు దేశ భద్రతకై పరుగు దేశంలో మిలిటరీ యుద్ధం జరిగినది చర్చలు కొనసాగుతున్నవి కార్మిక సమస్యలు విన్నవించుటకు తగిన సమయం కాదని, దేశ భద్రత దృష్టి ప్రకారం సమ్మె వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు కార్మిక సంఘాల నేతలు రామిల్ల రాంబాబు, దేశవేని నరసయ్య, ఎన్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

బీర్ పూర్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తాళ్ల ధర్మారం గ్రామంలోని కాంగ్రెస్ యువ నాయకుడు ఏనుగు మల్లారెడ్డి సోదరుడు ఏనుగు రవీందర్ సాత్విక వివాహ శుభకార్యం లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివాహ శుభకార్యానికి విచ్చేసినటువంటి కాంగ్రెస్ కార్యకర్తలతో నాయకులతో గ్రామాలలో వర్షాభావ పరిస్థితులతో రైతుల కష్టాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఏఎంసి డైరెక్టర్ జోగి రెడ్డి, మాజీ ఎంపీపీ రమేష్, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, మాజీ సర్పంచ్ బనక శంకర్, మొండయ్య, శేఖర్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, యూత్ నాయకులు ప్రవీణ్ యాదవ్, జాడి నగేష్, గంగాధర్, భూమేష్ , లక్ష్మీనారాయణ మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## వైద్యుల సమస్యల పట్ల ముందుండాలి

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్,సవరణలు,రాష్ట్ర స్థానిక శాఖల ధ్రువీకరణ జాతీయ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన డాక్టర్ గంగసాగర్ వైద్యుల సమస్యల పరిష్కారానికి ముందుండాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.జాతీయ స్థాయిలో గంగసాగర్ నియామకం అయిన సందర్భంగా పట్టణంలో వారి స్వగృహానికి ఎమ్మెల్యే సంజయ్ ఆదివారం వెళ్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మొరపు తేజ,ఆకుల ప్రవీణ్,అంగడి పురుషోత్తం, రాజేందర్ ,శ్రీనివాస్, శ్యామ్,రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వెల్లుల్ల గ్రామంలో రైతు కుటుంబాల ఆధ్వర్యంలో ఆదివారం నల్ల పోచమ్మ బోనాల ఉత్సవం నిర్వహించారు.ఈసందర్భంగా పోచమ్మ దేవాలయానికి బోనాలతో,యాటపిల్లలతో గ్రామంలో ఊరేగింపుగా డబ్బు చప్పుల్లతో ఘనంగా బోనాల పండగ నిర్వహించారు. అలాగే రాబోయే సీజన్లో ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా, ఆరోగ్యంగా ఉండాలని, గ్రామం ని చల్లగా చూడాలని,ప్రజలందరి ఆరోగ్యం చల్లగా ఉండాలని వేపకొమ్మలతో పసుపు కుంకుమలతో అమ్మవారికి పూజల కార్యక్రమంతో పాటు,బోనాలు నైవేద్యంతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈకార్యక్రమంలో గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉర్దూ భాషపై అవగాహన పెంపుకు ఐటా క్యాంప్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) ఆధ్వర్యంలో సమ్మర్ సెలవులలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కోసం ప్రత్యేక ఉర్దూ భాషా శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం 20 రోజులపాటు ప్రతి రోజు నిర్వహించబడుతుండగా ఈ శిబిరంలో సుమారు 40 నుండి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లలకు ఉర్దూ చదవడం, రాయడం నేర్పించేలా ఈ శిక్షణా శిబిరం రూపొందించబడిందని, సాయంత్రం సమయంలో విద్యార్థులకు స్వల్పాహారం (స్నాక్స్) కూడా అందజేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ రిపోర్టర్ సలీం ఫరూకీ "ఆసాన్ ఉర్దూ" పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటా కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ అలీ, ఐటా జనరల్ సెక్రెటరీ ఫసి ఉద్దీన్ షకీల్, మోమిన్, హమీదుల్ల ఖాన్, సఫీ జైన్ ఉల్ ఆబిదీన్, ఆసిఫ్ ఖాన్, ఉపాధ్యాయురాలు ఆర్షియా సుల్తానా, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకపక్ష ధోరణిలో బిజెపి ప్రభుత్వం......

## ప్రజాస్వామ్య గొంతుకను నొక్కుతున్న కేంద్రం .........

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి.

*ప్రభాత వార్త ఎల్కతుర్తి..*

సిపిఐ ఎలుకతుర్తి మండలకేంద్రంలో పదవ మహాసభ కు కామర వెంకటరమణ మర్రి శ్రీనివాస్ మరిపెల్లి తిరుమల అధ్యక్షాతన ఈసమావేశం జరుగగా ... మహాసభ ప్రారంభ ముందు సిపిఐ సీనియర్ నాయకులు జెండాను తండ మొండయ్య ఆవిష్కరించగా ప్రజలు కళాకారులు అట పాటలతో కమ్యూనిస్టులు సభను ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ నాయకులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ. కేంద్రప్రభుత్వ ఏకపక్ష ధోరణి పోతుందని కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతూ లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇస్తూ ప్రజల సంక్షేమంమును దెబ్బతీస్తుందని అన్నారు ప్రజల గొంతుకను అణిచివేస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను తుంగలో తొక్కుతూ రచయితలను కవులను కళాకారులను విద్యావేత్తలను అణిచివేస్తూ ప్రజాస్వామ్య న్ని మంటగలుగు తున్నార నీ అన్నారు కేంద్రంలో జాతీయవాదం పేరుతో హిందుత్వ ఏజెండాలో ముస్లిం క్రిస్టియన్లు కమ్యూనిస్టులపై విషం కక్కుతూ ప్రశ్నించే గొంతుకను నొక్కుతున్నార నీ వెంకట్ రెడ్డి సందర్భంగా అన్నారు నిరుద్యోగం ఆకలి దారిద్రం నిరంతరం పెరుగుతూ పేదలకు విద్య వైద్యం అందక ప్రజలు ఆందోళన కు గురవుతున్నార నీ కేంద్రం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని పేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఆదరి శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే .లక్ష్మణ్ సిపిఐ జిల్లా జిల్లా సమితి సభ్యులు కామర వెంకటరమణ మర్రి శ్రీనివాస్ శనిగరపు రాజకుమార్ నిమ్మల మనోహర్ ఆరెపల్లి చంద్రమోళి గడ్డం రాజ నర్సు వేముల కుమారస్వామి పెన్ రెడ్డి మోహన్ రెడ్డి మర్రి విజయ్ మరి పెల్లి తిరుమల తదితర కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొన్నారు




# కార్పొరేటర్ అరెస్టు అధికార దుర్వినియోగం..

## తూర్పులో కొనసాగుతున్న అక్రమ కేసులు అరెస్టులు..

## స్వపక్షం ప్రతిపక్షం తేడా లేకుండా అధికార దుర్వినియోగం..

## పార్టీ గెలుపుకు కారణమైన కార్పొరేటర్ పై అక్రమ కేసు..

## పార్టీలకు అతీతంగా బగ్గుమన్న ఉమ్మడి జిల్లా పద్మశాలి నేతలు

*వరంగల్ క్రైం మే 18 ప్రభాతవా*

వ్తరంగల్ తూర్పులో అధికార పార్టీ కాంగ్రెస్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ అక్రమ అరెస్టు తూర్పు నియోజకవర్గలో కలకలం సృష్టించింది. దశాబ్దాలుగా పార్టీవీడని నేతలపై తూర్పులో పార్టీ గెలుపుకు కారణమైన కార్పొరేటర్ పై అక్రమ కేసులు కొండా దంపతుల అహంకారం వర్గపోరుకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. ఓ.. బిసి నేత మరో బిసి నేతపై కవ్వింపు చర్యలకు పాల్పడడం అధికారులు, అధికార పార్టీ మంత్రికి సాధ్యంగా కనిపిస్తుంది. వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరగా కొండా దంపతులు అనుచరగనం వర్గపోరుకు ఆజ్యం పోస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ కేసులకు అండగా కొండా దంపతులకు అనుకూలంగా పోలీసులు నిలుస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దశబ్దాలుగా పార్టీని నమ్ముకుని ఎన్నో ఆటుపోట్లకు ఏదురోడ్డి పార్టీకి అండగా నిలిచిన నాయకులపై సైతం అక్రమ కేసులు బానాయించడం పై స్వపక్షంలో విఫక్షంలో ఆగ్రహ జ్వాలాలు రేకెత్తుతున్నాయి. ఆదివారం తాజాగా 20వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నికల ముందు బిఆరెస్ నుండి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ విజయానికి కార్పొరేటర్ సామాజిక వర్గం, వ్యక్తిగత ఇమేజ్ కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించింది. ఈ విషయం అధికార ప్రతీ పక్షాలు ఒప్పుకుని తీరాల్సిందేనని ముక్త కంఠంతో ఒప్పుకుంటున్నారు. ఉన్నట్టు ఉండి కార్పొరేటర్ అక్రమ అరెస్టు తూర్పు నియోజకవర్గలో సంచలనం సృష్టించడం కొండా దంపతులకు రాష్ట్ర పార్టీకి తల నొప్పిగా మారింది. కార్పొరేటర్ పద్మశాలి సామాజిక వర్గం ఉమ్మడి జిల్లా నేతలు పార్టీలకు అతీతంగా పోలీస్ స్టేషన్ చేరుకోవడం కలకలం సృష్టించింది. సోమవారం బంద్ పిలుపునివ్వడం పార్టీలకు అతీతంగా ఖండంచడం కొండా దంపతులకు, పోలీసులకు తలనొప్పిగా మారింది. మహిళా బాలత్కారం కేసులో అరెస్టు చేసిన పోలీసులు ఇద్దరు సొంత పూచికత్తుపై విడుదల చేయడం హాస్యాస్పదంగా మారింది. గతంలో సొంత పార్టీ సీనియర్ కాంగ్రెస్ నేతలపై, డివిజన్ అధ్యక్షులపై పెట్టిన అక్రమ కేసులను చూసి పార్టీ నేతలు అబద్రత భావంలో పడుతున్నారని పార్టీ మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తక్షనమే చొరవ చూపి చర్యలు తీసుకోవలని పార్టీ సీనియర్ జూనియర్ నేతలు వేడుకుంటున్నారు.



# సిపిఐగోడపత్రిక ఆవిష్కరణ

*భీమదేవరపల్లి మే 18 ప్రభాత వార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో సిపిఐ మహాసభల గోడపత్రిక ఆవిష్కరించారు. ఆదివారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద గోడ పత్రిక ఆవిష్కరించిన అనంతరం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 26, 27న హసన్పర్తి మండల కేంద్రంలో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఉద్యమాలు ఏ విధంగా చేయాలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం దిశ నిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ గ్రామ గ్రామాన విస్తరించి భవిష్యత్తులో రాజకీయంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేసేందుకు జిల్లా మహాసభలు వేదిక అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్ జిల్లా సమితి సభ్యులు మంచాల రమాదేవి నాయకులు సుంచు కుమారస్వామి సంజీవరెడ్డి టేకుమట్ల కుమారస్వామి గూడ బాలరాజు ఖమ్మంపల్లి కిషన్ తుమ్మల మమత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# దామెర లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు .....

## డప్పు సప్పులతో బయలుదేరిన భక్తులు..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని ధామెర గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలను భక్తులు డప్పు సప్పులతో అమ్మవారి ఆశీస్సుల కోసం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కోరిన కోరికలను తీర్చే అమ్మవారు ఆదివారం రోజున పోసవ్వ తల్లి బోనాలను ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీగా వస్తు నేడు అనగా సోమవారం రోజున బోనాలను ఏర్పాటు చేరుకొని దర్శనాల కోసం గౌడ కులస్తులు భక్తులు అమ్మవారి ఆశీస్సులు తీసుకొని మంగళవారం రోజున కోళ్ల మేకలను బలిచ్చి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటారని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమములో భక్తులు మంద. రమా దేవి తండ మొండయ్య ఉమ్మగోని ప్రభాకర్ పాటి భగవాన్ గౌడ్ తండ రమేష్ మొదలగు వారు ఉన్నారు...



# చల్లని కబురు..

## 27న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు చల్లటి కబురు అందించింది వాతావరణ శాఖ. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే భారత్ లో ప్రవేశించనున్నట్లు వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. ఈ సారి మాత్రం మే 27 నాటికే కేరళను తాకే అవకాశం ఉందని ఐఎండీ ప్రకటించింది. గత ఏడాది మే 30న, 2023లో జూన్ 8న, 2022లో మే 29న రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. మే 21నాటికి బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయని ఆ తర్వాత పరిస్థితులన్నీ అనుకూలిస్తే ముందుగా కేరళను తాకుతాయని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు.




# 20 నుంచి పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ,యు మే 18 ప్రభాతవార్త:*

కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. నాల్గవ సెమిస్టర్ పరిక్షలు ముందుగా ప్రకటించిన విధంగా మే నెల 20 వ తేది నుంచి జరుగుతాయి అని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు, విద్యార్థులు హాల్ టికెట్ లు వెబ్ సైట్ లో పెట్టినట్టు, వారు తమ హాల్ టికెట్ లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు అని కుడా తెలిపారు.

# సరస్వతి పుష్కరాలకు ఆదివారం కాళేశ్వరంకు పోటెత్తిన జనం

## నాల్గవ రోజు ఆర్టీసీ బస్సులలో భారీగా పెరిగిన ప్రయాణికులు

## ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*మే 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సరస్వతి పుష్కరాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని తొమ్మిది డిపోల నుండి ఆదివారం భారీ సంఖ్యలో ప్రయాణికులు పెరిగారని ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. మొదటిరోజు 6,500 మంది ప్రయాణికులు, రెండవ రోజు శుక్రవారం 10,000 మంది ప్రయాణికులు, మూడవరోజు శనివారం 15,000 మంది, నాల్గవ రోజు ఆదివారం 21,800 మంది ప్రయాణించినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. అత్యధికంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి బస్టాండ్ ల నుండి ప్రయాణికులు ప్రయాణించినట్లు తెలియజేశారు. కాళేశ్వరానికి ఆదివారం రాత్రి 7 గంటల వరకు మొత్తం 394 ట్రిప్పుల లో 21,800 మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రియాణించినట్లు అత్యధిక భాగం మహిళా ప్రయాణికులు ( మహాలక్ష్మి ౖ పథకం ) ఉన్నారని అన్నారు. మహాలక్ష్మి ౖ పథకం వల్ల ఆర్టీసీకి మంచి ఆదాయం వచ్చి లాభాల బాటలో నడుస్తుందని అన్నారు. నేడు సోమవారం కూడా అత్యధికంగా ప్రయాణికులు ప్రయాణించవచ్చని అంచనా వేస్తున్నామని, ప్రయాణికులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు. పుష్కరాల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని అన్నారు. సురక్షిత ప్రయాణానికి మరో పేరే ఆర్టీసీ అని, ప్రజలందరూ ఆర్టీసీ ని ఆదరించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్త ద్వారా సరస్వతి పుష్కర ప్రయాణికులకు తెలియజేశారు.



# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

నెక్కొండ, మే 18, ప్రభాతవార్త

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను సూచించారు. ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి ఇప్పటివరకు



సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా! ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? అని ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలను వెంటనే ఖాళీ చేసే ప్రయత్నం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకూడదని, ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి తూకం చేయించాలని నిర్వాహకులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కర ఏర్పాట్లను హెలిక్యాప్టర్ ద్వారా పరిశీలించిన జిల్లా ఉన్నత అధికారులు

కాళేశ్వరం, మే 18, ప్రభాతవార్త



ఆదివారం కాళేశ్వరంలో జాయ్ రైడ్ ద్వారా సరస్వతి పుష్కర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కరీంనగర్ సిపి గౌస్ అలం, కరీంనగర్ స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్. ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాయ్ రైడ్ ద్వారా సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా పుష్కర ఘాట్‌లు, రహదారి సదుపాయాలు, శానిటేషన్, శుద్ధీకరణ చర్యలు, టెంట్ సిటీ, స్టాళ్లు, భద్రతా ఏర్పాట్లును పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు జాయ్ రైడ్ హెలికాప్టర్ ద్వారా త్రివేణి సంగమం, కాళేశ్వర దేవస్థానం, కాళేశ్వరం చుట్టు ప్రక్కల అడవులు తదితర అందాలను వీక్షి ంచడానికి జాయ్ రైడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## జాయ్ రైడ్ హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ

కాళేశ్వరం, మే 18, ప్రభాతవార్త



హెలిప్యాడ్ వజ్జాయ్ రైడ్ హెలికాప్టర్, సరస్వతి ఘాట్ ను ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. భక్తులు కాళేశ్వరం అందాలను వీక్షి ంచేందుకు అనువుగా జాయ్ రైడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం సరస్వతి ఘాట్ ప్రాంతాలను పరిశీలించారు. ఏర్పాట్లను సమీక్షి స్తూ, వాకీటాకీ ద్వారా అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం భక్తుల రద్దీ పెరుగుతుందని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అధికారులు వారి కేటాయించిన విధుల్లో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విభాగం అధికారులు వారి ప్రదేశాల్లో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా ఆదేశించారు. స్నాన ఘాట్స్ వద్ద పరిశుభ్రత పాటించాలని సూచించారు భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని, శుభ్రత, నీటి సరఫరా, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సమర్ధవంతంగా పనిచేయండి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

కాళేశ్వరం, మే 18, ప్రభాతవార్త

సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఆదివారం ఎస్పీ కిరణ్ ఖరే కాళేశ్వరానికి వచ్చే వివిధ రూట్లను, ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశం ఉన్న వివిధ మార్గాలను స్వయంగా పరిశీలించి, డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీని చూస్తూ, పోలీసు అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా ఫుట్ పెట్రోలింగ్, బైక్ పెట్రోలింగ్, పెట్రో కార్ ద్వారా అధికారులు, సిబ్బంది పనిచేయాలని, ముఖ్యంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోరకు వాహనాలు రోడ్డుకు ఇరువువైపుల నిలపకుండా జాగ్రత్త పడాలనీ, పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలనీ అన్నారు.



# రోడ్డు నిర్మాణం పూర్తి... బస్సు కోసం ఎదురుచూపు

చెన్నారావుపేట, మే 18, ప్రభాతవార్త

రోడ్డు నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా ఆర్టీసి బస్సు కోసం ప్రజలు ఎదురుచూస్తున్న దుస్థితి మండలంలో నెలకొంది. పల్లె పల్లెకు బస్సు సర్వీసు నడుపాల్సిన సమయంలో రోడ్డు సౌకర్యం ఉన్నా బస్సు సేవలు అందని ద్రాక్షగానే మారాయని పలువురు పేర్కొంటున్నారు.

**-నిలిచిన పలు సర్వీసులు....:** కాగా మండలంలో పలు గ్రామాలకు నిరంతరం కొనసాగే సర్వీసులు నిలిచిపోయాయి. నర్సంపేట ఆర్టీసి డిపో నుండి చెన్నారావుపేట, జల్లి, ఎల్లాయిగూడెం, పదహారుచింతల్‌తండా మీదుగా గూడూరు మండలం గుండెంగ, నెక్కొండ మండలం నాగారం వరకు బస్సు సర్వీసు కొనసాగేది. అలాగే నర్సంపేట నుండి చెన్నారావుపేట తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట, బోజర్వు గ్రామాలకు అలాగే నర్సంపేట నుండి ఎల్లాయిగూడెం వరకు మరో బస్సు సర్వీసు కొనసాగేది.

**-నిలిచిన సర్వీసులతో ప్రజలు ఇబ్బందులు....:** కాగా ఈ మార్గాలలో ప్రైవేటు వాహనాలు లేకపోవడంతో ప్రజలు ఎక్కువగా ఆర్టీసి బస్సులపైనే ఆధారపడి ఉండేవారు. బస్సు సర్వీసు లేక ఆయా గ్రామాలు, గిరిజన తండా వాసులు నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సర్వీసు ఎంతో విజయవంతంగా నడుస్తుంటే




తమకు మాత్రం అండం లేదంటున్నారు. ఈ మార్గంలో బస్సు సర్వీసు తిరిగి ఏర్పాటు చేస్తే ఎంతో మంది ప్రజలకు సౌకర్యవంతంగా ఉందంటున్నారు.

**-రోడ్డు నిర్మాణం పూర్తి....:** కాగా గతంలో



జల్లి నుండి ఎల్లాయిగూడెం, పాపయ్యపేట వరకు ఏర్పాటు చేసిన రోడ్డు జల్లిలో నిలిచిపోయింది. కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో జల్లి గ్రామంలో అట్టి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశారు. దీంతో వాహనాలు యదావిధిగా వెళుతున్నాయి. ఈ క్రమంలో ఈ మార్గంలో తిరిగి ఆర్టీసి బస్సును కొనసాగించాలని పలువురు కోరుతున్నారు. ప్రస్తుతం తిమ్మరాయిపహాడ్ మార్గంలో రోడ్డు పనులు నడుస్తున్నందున పాపయ్యపేట బస్సు సర్వీసును జల్లి, ఎల్లాయిగూడెం మీదుగా బోజర్వు వరకు నడిపించాలంటున్నారు. అలాగే నర్సంపేట నుండి జల్లి లింగగిరి నెక్కొండ వైపు వేళ్లే ఆర్టీసి బస్సు నిరంతరంగా నడిచేదన్నారు. లింగగిరి రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటం మూలంగా సర్వీసులు నిలిచిపోయాయన్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి బస్సు సర్వీసును కొనసాగించాలని పలువురు కోరుతున్నారు.

**-జల్లిలో బస్టాండు నిర్మించాలి...:** అటు నర్సంపేట ఇటు నెక్కొండ పలు గ్రామాలకు జల్లి గ్రామం ప్రధాన కూడలిగా ఉన్నందున గ్రామంలో ఆర్టీసి బస్టుండును నిర్మించాలని ఇదే గ్రామానికి చెందిన ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ అన్నారు. గతంలో సైతం ఆర్టీసి అధికారులు బస్టాండును నిర్మించారన్నారు. అట్టి బస్టాండు శిథిలమై పోయిందన్నారు. ప్రయాణికుల రద్దీ వారి సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసి అధికారులు గతంలో మాదిరిగానే తిరిగి బస్టాండును నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# కమ్యూనిస్టు పద్ధతిలో నూతన ఆదర్శ వివాహం

### -హిందూ,ముస్లిం,క్రిస్టియన్ సాంప్రదాయాలకు భిన్నంగా

### -వివాహం జరిపించిన సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు

మహబూబాబాద్ టౌన్,మే18,ప్రభాతవార్త:

హిందు, ముస్లిం, క్రిస్టియన్ మతాల సాంప్రదాయాలకు భిన్నంగా కమ్యూనిస్టు పద్ధతిలో జిల్లాకేంద్రంలోని పిఎస్ఆర్ కన్వెన్షన్‌లో సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు ఆధ్వర్యంలో ఆదివారం నూతన ఆదర్శ వివాహాన్ని జరిపించారు. వివరాల్లోకి వెళితె సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్-నాగమణి దంపతుల కుమారుడు ఆకాష్‌తో మహబూబాబాద్ చెందిన బొమ్మ వెంకటేశ్వర్లు-రోజా రమణిల కుమార్తె అమృత



వర్షిణిల ఆధర్ష వివాహాన్ని బి.వి రాఘవులు ఆచార్వత్వంలో కమ్యూనిస్టు పద్ధతిలో దండలు మార్పించి వివాహ ప్రమాణ పత్రాలపై సంతకాలు చేయించి వధువు,వరుడితో ప్రమాణ పత్రాలు చదివించి సాక్షుల సంతకాలతో ఆదర్శ వివాహాన్ని జరిపించారు. ఈ మేరకు మహబూబాబాద్ ఎంపి పొరిక బలరాంనాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, తమ్మినేని వీరభద్రం, జి.నాగయ్య, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్‌లు, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌లు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. దంపతులను ఆశీర్వదించిన వారిలో పోతినేని సుదర్శన్, జూలకంటి రాంగారెడ్డి, పాలడుగు భాస్కర్, నున్న నాగేశ్వర్‌రావు, గండు సావిత్రమ్మ, మాచర్ల రామచంద్రయ్య, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, రాములు, కృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గుగులోతు వెంకట్ నాయక్, ప్రముఖులు, న్యాయవాదులు, పారిశ్రామిక వేత్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# వ్యాపారులకు రైతులకు సౌకర్యాలు కల్పిస్తాం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల లోని చిరు వ్యాపారులకు , రైతు బజారులో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు . సిరిసిల్ల పట్టణంలోని రైతు బజార్ ను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ పరిశీలించారు. రైతులు, కూరగాయల విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా షెడ్లు నిర్మిస్థానమని, కనీస వసతులు కల్పిస్తామని తెలిపారు.జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలసిరిసిల్ల పట్టణంలోని గ్రంథాలయం ఆవరణలో మహాత్మా శ్రీ జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, తదితరులు పరిశీలించారు.స్టేడియం నిర్మాణానికి చర్యలు సిరిసిల్లలోని క్రికెట్ క్రీడాకారులు, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల మానేరు వాగు సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మానేరు ఆవరణలోని స్థలాన్ని పరిశీలించారు.



ప్రభుత్వ విప్ బ్యాటింగ్ చేయగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బౌలింగ్ చేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సిరిసిల్ల మానేరు వాగు సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, ఆర్డీఓ వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వెంగళ లక్ష్మీ ౖ నర్సు , ఎల్ల లక్ష్మీ ౖనారాయణ, శ్రీకాంత్, గోలి వెంకటరమణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## ఈ నేల 22 న జరిగే హిందూ ఏక్త యాత్రను విజవంతం చెయాలి!

మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్,,

వీర్నపల్లి ప్రభాత వార్త:



వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశంలో తేది 2252025 గురువారం రోజు కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో చేపట్టిన "హిందూ !!ఏక్తాయాత్ర" కు వీర్నపల్లి మండలం నుండి కార్యకర్తలు మండలంలోని సమస్త హిందూ బందావులు భారీ ఎత్తున తరలి వెళ్లాలని వీర్నపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఇంచార్జ్ గూడూరి భాస్కర్ పిలుపునివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు. ఉపాధ్యక్షులు లాకావత్ రాజు. మండల మాజీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు మాలోత్ ప్రకాష్ నాయక్.బానోతు శ్రీనివాస్. కంచర్ల రవి.నక్క సత్యం.భూక్యా గజన్.అజ్మీర తిరుపతి.బానోత్ పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న సైనికునికి స్వాగతం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని స్వగ్రామం విచ్చేసిన వీర సైనికుడు అంతటి అనిల్ కుమార్ గౌడ్ కు ఇల్లంతకుంట గ్రామస్తులు ఆదివారం ఘన స్వాగతం పలికారు.ముందుగా అనిల్ కుమార్ గౌడ్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఆపరేషన్ సింధూర్ గురుంచి అయన మాటల్లో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తీవ్రవాదాన్ని అణిచివేయడానికి మన ప్రభుత్వం జరిపిన ఈ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని ధైర్య సాహసాలు చూపిన మన భారత సేనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లు ఒగ్గు నర్సయ్య



యాదవ్,కొయ్యడ భాస్కర్, ఎండి నయన్,ఉప్పల్ అమరేందర్, ముంజ భాస్కర్, మేకల మల్లేశం,బండారు రాజు,మామిడి తిరుపతి, గైని కిరణ్,అంతటి రమేష్, అంతటి శ్రీనివాస్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాసుపుస్తకాలు జారీ చేయాలి

భువనగిరి రూరల్ మే 18 ప్రభాతవార్త



:భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లని 15 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న దళిత కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హన్మామాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లో సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూములను రైతులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గత 70, 80 సంవత్సరాలుగా దళితులు ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకొని బతుకు తున్నారని, నాటినుండి నేటి వరకు అనేకమార్లు ప్రభుత్వానికి పట్టా సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టా సర్టిఫికెట్లు ఇవ్వలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోజియంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, రైతులు రాజు, మూడుగుల బాల్ నర్సింహ, బండారి ఉప్పలయ్య, సింగారం బిక్షపతి, మూడుగుల ఉప్పలయ్య, సింగారం జహంగీర్ , మూడుగుల పరమేష్ , బండారి ప్రభాకర్ , మూడుగుల మహేష్ , మూడడుగుల లింగం తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య రంగంలో లింగన్నపేట కవి రచయితకు డాక్టరేట్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కవి రచయితగా ఎన్నో రాష్ట్ర జాతీయ పురస్కారాలు అందుకున్న గంభీరావుపేట మండలం లింగన్నపేట్ గ్రామ వాస్తవ్యులుతంగళ్ళ పల్లి ప్రభాకర్ ఆదివారము డాక్టరేట్ అందుకున్నారు. మంథనిలో ప్రముఖ కవి చిత్రకారుడు దూడపాక శ్రీధర్ డా. వైరాగ్యం ప్రభాకర్, పోర్ల వేణుగోపాల్ చేతులమీదుగా ప్రభాకర్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.డేస్పింగ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫాండెషన్ ( యు ఎస్ ఏ )డేస్పింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు మంథని వేదికగా డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రెండు పుస్తకాలు రచించి తొమ్మిది సంకలనల్లో పాల్గొని విభిన్న కవితా రత్నగా పేరు పొందిన ప్రభాకర్ ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ పొందడం సాహితీ ప్రియులు, గ్రామ ప్రజలు, బీజేపీ నాయకులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## పుస్తె మట్టెల పంపిణి

గంభీరావుపేట, ప్రభాతవార్త



:గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పాడి రైతు జంగం రాజు బాలమణి ల కుమార్తె శివాని వివాహానికి ఆదివారం పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో పెళ్లికూతురుకి పుస్తె మట్టెలు అందించారు. కార్యక్రమంలో నర్మాల పాలకేంద్రం చెర్మన్ జంగం స్వామి యాదవ్, సభ్యులు కిషన్ ప్రకాష్, శ్రీహరి, లింగం, శ్రీను, నర్సింలు, ఆంజనేయులు, గోపాల్, శంకరయ్య, ప్రకాష్ రావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## జవహర్ లాల్ తండాలో మొలకేత్తుతున్న సన్నవడ్లు

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని జవహర్ లాల్ నాయక్ తండా గ్రామంలో గత నెల రోజులుగా సన్నవడ్లు కొనుగోలు కేంద్రంలోనే తుకం వేసిన సంచులు ఉన్నాయని వాటిని తీసుకు వెళ్ళడానికి లారీలు రావడం లేదని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తుకం వేసిన సంచులు గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి సంచులు చిరిగి ధాన్యం మొలకేత్తు తున్నాయని రైతులు తెలియజేశారు ఇప్పటికైనా ఐకేపి సెంటర్ నిర్వాహకులు,సి సి, సి ఏ, వి ఓ ఏ ఏ పి ఎం,సంబంధిత అధికారులు స్పందించి మిల్లార్లతో, లారీల యజమానులతో మాట్లాడి రైతులకు నష్టం జరగకుండా చూడాలని జవహర్ లాల్ నాయక్ తండా గ్రామ రైతులు కోరుతున్నారు కార్యక్రమంలో రైతులు భూక్య రాందాస్, భూక్య రాజాం, అజ్మీరా నవీన్, బన్నాజీ, హేమాజీ, హమాలీ కూలీలు ఉన్నారు



# సత్యసాయి సేవలు అభినందనీయం

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:





మారుమూల్ల గ్రామాలలో సైతం సత్యసాయి సేవలు అభినందనీయమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుబెంగళూరు ముద్దనహళ్లి లోని సత్యసాయి జాతీయ స్థాయి వెల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,డా.ప్రశాంత్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ లను సద్గురు మధుసూదన, సత్య సాయి వెల్ నెస్ సభ్యులు సత్కరించారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూదేశ వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో సత్య సాయి వాలంటీర్ల వైద్య సేవలు అభినందనీయం..జగిత్యాల లో నిర్వహించిన సత్య సాయి సేవలు అభినందనీయం.సిద్దిపేట దగ్గర కొండపాకలో చిన్న పిల్లలకు గుండె శస్త్ర చికిత్సలు చేయడం,ఎంతో మందికి కి ప్రాణ దానం చేయడం జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోషకాలు అందించే కార్యక్రమం లో భాగంగా రాగి మాల్ట్ అందించారని,ఈ ఏడాది కూడా జగిత్యాలలో అమలు చేయాలని కోరారు. జగిత్యాలలో సత్యసాయి చారిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డా.నాగ రాజు,డా.కనకదుర్గ ,డా.సంతోష్ రెడ్డి, ఊటీరీ శ్రీకాంత్, యశస్వి శ్రీనివాస్,గంగాధర్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ కార్డు యాప్‌తో ప్రజలకు సత్వర సేవలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈ కార్డు యాప్ తో ప్రజలకు సత్వర సేవలు

**ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి**

**తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్**

అందించడం జరుగుతుందని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆటోవాలా జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూఆధునిక సాంకేతికతను ఈ కార్డ్ ఆప్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు కనిపెట్టిన ఈ కార్డ్ యాప్ అందివ్వు చ్చుకోవడం ద్వారా ప్రజలకు మరింత సత్వర సేవలు అందించవ చ్చున్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు భావితరాల విద్యార్థులు మరింత నైపుణ్యంతో ముందుకు వెళ్లాలని జగిత్యాల ఈ కార్డ్ అప్లికేషన్ ఆప్ అందరికీ పనిచేస్తుందన్నారు. ఈకార్డ్ ఆప్ సక్సెస్ మీట్ కార్యక్రమంలో భాగంగా స్పైస్ కిచెన్ హాల్లో జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈ కార్డ్ ఫౌండర్ షాజాఖాన్, సీఈవో సాయి తేజ, కేదార్, అభి మనోజ్ సుబ్బు మరియు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**-సామాజిక కార్యక్రమాల కోసం నిధి ఏర్పాటు**

**-పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాల విద్యానగర్1994-95 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి పూర్తి చేసుకుని 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో విద్యార్థులు పట్టణంలోని వశిష్ట ఇన్ మండపంలో పూర్వ సమ్మేళనం నిర్వహించారు.. ఈ సందర్భంగా 30 ఏళ్ల క్రితం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం తమ వద్ద చదువుకున్న విద్యార్థులు ఎంతో ఆదారాభిమానాలతో తమను గుర్తుంచుకొని సన్మానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.. 30 ఏళ్ల కాలంలో అనేక శిఖరాలను అధిరోహించిన విద్యార్థులను అభినందించారు.. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.. సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఆనాటి రాజరాజేశ్వర విద్యార్థులు ముందుకు రావాలని అందుకోసం ఒక నిధిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నెమురు గొమ్ముల తిరుపతిరావు, ఉపాధ్యాయులు మండలోజు ఉదయ్ భాస్కర్, ఎం శ్రీనివాసరావు కొత్తూరి మహేష్ కుమార్, ఆర్ రామారావు, విద్యార్థిని విద్యార్థులు దావ సురేష్ పైడిపల్లి వామన్ రావు ఏ రాజశేఖర్ రెడ్డి మధుసూదన్ రావు నల్ల విజయ్ సూర్య జ్యోత్స్న శైలజ గీత మాధవి లక్ష్మి స్వప్న పాల్గొన్నారు

# రేపటి నుండి క్షయ పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం క్రింద వంద రోజుల కార్యచరణ కార్యక్రమను 19 సోమవారం నుండి జగిత్యాల జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధికి గురి అయ్యేటువంటి అవకాశం ఉన్న వలనరబుల్ పాపులేషన్ ను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. జిల్లాలోని 397 గ్రామాలలో ప్రతి ఒక్క గ్రామంలో క్షయ అనుమానితులను అక్కడే పరీక్షించి ఎక్స్రేలు కూడా నిర్వహించి ఫలితాలు వెంటబెట్టే తెలుపుతామన్నారు. వీరిలో ఎక్కువగా 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు, పొగ త్రాగేవారు, ఆల్కహాల్ త్రాగడం,పొగాకు తినడం, దయాబెటిస్ ఉన్నటువంటి వారిని పరీక్షి స్తామని తెలిపారు. 100 రోజులలో అన్ని గ్రామాల వారందరినీ స్క్రీనింగ్ చేసి స్పూటం పరీక్షలు చేయడం, ఎక్స్రే లు తీసి టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఒకవేళ నెగటివ్ వచ్చినట్లయితే టీబి ప్రివెంటివ్ థెరపి ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల: టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం క్రింద వంద రోజుల కార్యచరణ కార్యక్రమను 19 సోమవారం నుండి జగిత్యాల జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధికి గురి అయ్యేటువంటి అవకాశం ఉన్న వలనరబుల్ పాపులేషన్ ను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. జిల్లాలోని 397 గ్రామాలలో ప్రతి ఒక్క గ్రామంలో క్షయ అనుమానితులను అక్కడే పరీక్షించి ఎక్స్రేలు కూడా నిర్వహించి ఫలితాలు వెంటబెట్టే తెలుపు తామన్నారు. వీరిలో ఎక్కువగా 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు, పొగ త్రాగే వారు, ఆల్కహాల్ త్రాగ డం,పొగాకు తినడం, దయాబెటిస్ ఉన్నటు వంటి వారిని పరీక్షి స్తామని తెలి పారు. 100 రోజులలో అన్ని గ్రామాల వారందరినీ స్క్రీనింగ్ చేసి స్పూటం పరీక్షలు చేయడం, ఎక్స్రే లు తీసి టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఒకవేళ నెగటివ్ వచ్చినట్లయితే టీబి ప్రివెంటివ్ థెరపి ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకృతి వ్యవసాయం**

**గ్రామ వికాస ప్రాంత సంయోజకులు జిన్నా సత్యనారాయణరెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యత అని దేశ సౌభాగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని గ్రామ వికాస్ ప్రాంత సంయోజకులు జిన్నా సత్యనారాయణ రెడ్డి అన్నారు. మాధవ సేవ పరిషత్ ఆధ్వర్యంలో తాటిపెల్లి సురభి గోశాలలో ఆదివారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వందమంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ సౌభాగ్యం, సామాన్య ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వికాసం, పర్యావరణ పరిరక్షణ కోసం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు. రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ భారతి ప్రాంత అధ్యక్షురాలు సూర్య కళ, అనంతపూర్ కు చెందిన దక్షి ణ భారత ప్రకృతి వ్యవసాయ శిక్షణ నిపుణులు నాగరాజు , ప్రకృతి వ్యవసాయ రైతు, శిక్షకులు రవీంద్ర నాయక్, మురళీధర గోశాల నిర్వాహకులు చెన్నమనేని పద్మ, సురభి గోశాల అధ్యక్ష, కార్యదర్శులు డా .తురగ రాజిరెడ్డి, బందారి కమలాకర్ రావు, మాధవ సేవ పరిషత్ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, అశోక్ రావు, మంచాల జగన్, రామారావు, మధుసూదన్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సత్తె పిరిల దర్గాకు తరలిన సమ్మక్క సారక్క ట్రాక్టర్ అసోసియేషన్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామ సమ్మక్క సారక్క ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గొల్లపల్లి సత్తె పిరిల దర్గా కు ట్రాక్టర్ల తో ర్యాలీ నిర్వహించి తరలి వెళ్లారు.సత్తె పిరిల దర్గా వద్ద కందూరు చేసి ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు బాగుండాలని,పాడి,పంటలు బాగా పండాలని,వర్షాలు సమృద్ధిగా కురవాలని దర్గా లో పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క సారక్క ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు తదితరులున్నారు..



కరీంనగర్ వార్త

## నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే గంగు

**కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):**

మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ ఆదివారం రోజున నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. మొదటగా గోదాం గడ్డలోని ముస్లిం స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు.అనంతరం సాయినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్య పిల్లల ఆసుపత్రిని ప్రారంభించారు. కొత్తపల్లి మండలంలోని బదిపల్లి గ్రామంలో అలర్మేల్ మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా కళ్యాణ్ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గంగుల హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గంగులను ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గంగుల తో పాటు మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, దుర్శెడ్ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు,అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ, మిడిదొడ్డి నవీన్,ఆలయకమిటి బాధ్యులు పాల్గొన్నారు.



## గత పాలకుల తప్పిదాలతో ప్రజాధనం వృథా అయ్యింది

### పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

### సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఫైర్

**కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):**

గత పాలకుల తప్పిదాల వల్ల,నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయ్యిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.కరీంనగర్ కళతో కళాకారులతో అభివృద్ధి సంక్షేమంతో కలకలలాడుతుందని పచ్చ కామెర్లోళ్లకు లోకమంతా పచ్చగానే కనిపిస్తోందన్నారు. బిఆర్ఎస్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డి లను,బిఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా అర్హులకు మాత్రమే ఇచ్చే విధంగా ఎవరి ప్రమేయం లేకుండా జరుగుతుందన్నారు. అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గత బిఆర్ఎస్ పాలనలో ఏపథకమైనా పింక్ చొక్కాలకు మాత్రమే వర్తించేదని నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.కేబుల్ బ్రిడ్జిపై డైనమిక్ లైటింగ్ కోసం ఆరు కోట్లు ఖర్చు పెట్టారని టెండర్ ప్రక్రియలో దాని భాధ్యత భద్రత మరచిపోవడం వల్ల వెలిగించిన నెల రోజుల్లోనే విలువైన సామగ్రి దొంగల పాలయ్యాయని దానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమేంటని ప్రశ్నించారు.కోట్ల రూపాయల ప్రజా ధనం ఖర్చుపెట్టి ఐల్యాండ్లు సుందరీకరణ చేశారు కానీ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల రెండు మూడు సంవత్సరాలలోపే ఎక్కడికక్కడ ఊడి పోతున్నాయని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.స్మార్ట్ సిటీ నిధులు పదహారు కోట్లు ఖర్చు పెట్టి డంపు యార్డులో బయో మైనింగ్ మిషన్ ఏర్పాటు చేస్తే అది ఎందుకు పనికి రాకుండా పోయిందని దానికి భాధ్యత ఆనాటి బిఆర్ఎస్ పాలక వర్గానిది కేంద్ర ప్రభుత్వ నాయకులది కాదా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకుల వైఖరి దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ లు అభివృద్ధిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నారని పేర్కొన్నారు.ఆదివారం నిర్వహించిన ఈ విలేకరుల సమావేశంలో దన్నసింగ్,జిడి రమేష్, కోడూరి రవీందర్ గౌడ్,బత్తిని చంద్రయ్య,మార్క రాజా గౌడ్,నదీమ్,సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతీ ఇంటి నుండి వచ్చేలా ప్రచారం చేయండి...

### హిందూ ఏక్తా యాత్ర మండల ఇంచార్జి ఏలేటి చంద్రారెడ్డి.

**తిమ్మాపూర్, (ప్రభాత వార్త):**

మే 22 న కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయడం కోసం ప్రతీ ఇంటి నుండి హాజరయ్యేలా ప్రచారం చేయాలని హిందూ ఏక్తా యాత్ర మండల ఇంచార్జి ఏలేటి చంద్రారెడ్డి పేర్కొన్నారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా నిర్వహించినట్లుగానే ఈ ఏడాది కూడా యాత్ర ను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లో హిందువుల పై దాడులు జరుగుతున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. కాశ్మీర్ లోని పహల్గామ్ లో హిందువుల మీద జరిగిన ఉగ్రవాదుల దాడుల విషయంలో మరోసారి జరగకుండా దేశంలోని హిందువులంతా ఐకమత్యంగా ఉంటూ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రచారం చేసేందుకు గోడ పత్రిక లను ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులు తమ్మనవేని రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా నాయకులు బోనాల మోహన్,వేల్పుల రవీందర్ యాదవ్,రామిడి మల్లారెడ్డి,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,తొర్తి సంతోష్,వేల్పుల ఒదయ్య యాదవ్,కార్యకర్తలు ఉప్పులేటి జీవన్,బొద్దు అశోక్, పుట్ట ఓంకార్,రేగూరి సుగుణాకర్,జంగ సునీల్ రెడ్డి,కూన సంపత్,పాశం వెంకటయ్య,ప్రదీప్ రెడ్డి, అల్లెపు కుమార్,అంది శేఖర్,రామిడి మహేందర్ రెడ్డి,బండి అఖిల్,వీణవంక అంజయ్య,బుడిగె మహేష్,గుంటుక శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సుందరయ్య వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయం

### డిసిపిఎం జిల్లా కార్యదర్శి

**కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):**

చైతన్యస్ఫూర్తికి ఆయనో ప్రతీక,సమసమాజ నిర్మాణమే జీవిత లక్ష్యంగా జీవితాంతమూ కృషి చేసిన మహనేత,ప్రజాశ్రేయస్సే కర్తవ్యంగా నడిచిన నిరాడంబర నిబద్ధజోధ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వారోత్సవాలు జయప్రదం చేయాలి సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.దీనుల కోసం,పేదల కోసం శ్రమించాడు. సైకిల్ మీదే చట్టసభలకు వెళ్లిన ప్రజానాయకుడు.ఆయన గురించి తెలుసుకోవడం రేపటి తరానికి ఒక స్ఫూర్తి..సమసమాజ భావనకు ప్రతిరూపం సుందరయ్య అని కొనియాడారు..అసాధారణమైన త్యాగాలు చేసిన అత్యున్నత నేత.1985 మే19న అనారోగ్యంతో కన్నుమూశారు. సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకొని సభలు,సమావేశాలు,సెమినార్ నిర్వహించి జిల్లాలో వారోత్సవాలు జయప్రదం చేయాలని వాసుదేవరెడ్డి అన్నారు.

## నిరుద్యోగులకు పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి ఇచ్చింది ?

**చిగురుమామిడి, (ప్రభాత వార్త):**

గత పది ఏళ్ల అధికారంలో ఉండి బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను నిర్వీర్యం చేసిందని, అధికారం కోల్పోయాక బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావులు నిరుద్యోగుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్ ఎద్దేవా చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులు, ఉద్యోగస్తులు ఏకమై కేసీఆర్ కుటుంబానికి ఉన్న ఉద్యోగాలను పీకేసారన్న సంగతిని బిఆర్ఎస్ నాయకులు మరిచిపోరాదన్నారు.పదేళ్ల కాలంలో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు జల్లి వారి భవిష్యత్తును నిర్వీర్యం చేసి ఇప్పుడు నిరుద్యోగుల పట్ల కపట ప్రేమ చూపించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లేనని వారు అన్నారు. పదేళ్ల కాలంలో ప్రజా వ్యతిరేక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపేందుకు ఒక్క పోలీస్ శాఖలో మాత్రమే ఉద్యోగాలు భర్తీ చేశారన్నారు. తెలంగాణ ఏర్పడితే కాంట్రాక్ట్ పద్ధతి, అవుట్సోర్సింగ్ విధానం పూర్తిగా రద్దు చేసి ఉద్యోగస్తులందరినీ పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారన్నారు. ఉద్యోగస్తులకు పిఆర్సి ఇవ్వకుండా ఐదు శాతం ఐ ఆర్ ప్రకటిస్తూ రెండున్నర శాతం డి.ఏ పెండింగ్లో పెట్టి ఉద్యోగస్తులు ఆగ్రహానికి గురైన విషయం మర్చిపోయారా అని అన్నారు. ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తుందని అడగకుండానే 55 సంవత్సరాల వయపరిమితిని 61 సంవత్సరాలకు పెంచినది నిజం కాదా అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం గత ఐదువేల డీఎస్సీ ఉద్యోగాలను రెట్టింపు చేసి 11 వేలకు నోటిఫికేషన్ ఇచ్చి టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశారు అన్నారు. ఇప్పటికే 18 నెలల కాలంలో దాదాపుగా 50వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వంది అని అన్నారు. ఉద్యోగస్తులు కోరిన కోర్కెల్లో 48 అంశాలలో ఆర్థిక పరమైన అంశాలు దఫాల వారీగా, ఆర్థి కేతర అంశాలన్నింటినీ పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తామని దానికి రేవంత్ రెడ్డి కమిటీని కూడా వేశారన్న విషయాన్ని గుర్తు చేశారు. నిరుద్యోగులకు నోటిఫికేషన్ ఇవ్వడంలో గాని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత తీసుకురావాలన్న బిఆర్ఎస్ నాయకుల దుర్మార్గమైన ఆలోచనను ప్రజలే తిప్పికొడతారన్నారు.ఈ సమావేశములో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల లచ్చిరెడ్డి, దూల్మిట్ట నరసింహ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్, దొడ్డ రమణ రెడ్డి,బోయిని వంశీకృష్ణ, బెజ్జంకి అంజయ్య, జెల్ల రమేష్, పెసరు శ్రీనివాస్, పోతర్ల శివాంజనేయులు, పోలు శ్రీనివాస్, కవ్వంపెల్లి సంజీవ్ కుమార్, బోయిని హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లి గ్రామంలో పర్యటించారు.వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలకగా, ఆలయ పండితులు ఆశీర్వచనం అందించారు.అంతకుముందు కేంద్రమంత్రి మానకొండూరు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలం వంతడపుల వెల్లి, ఫొటోగ్రాఫర్, పేదింటి బిడ్డ నవీన్ కుమార్ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' లో భాగంగా కాశ్మీర్ లోని కేరీ బెటాలియన్ లో సేవలందించిన ఆర్మీ జవాన్ నాయక్ కేంద్ర మంత్రిని కలిశారు. 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా ఆర్మీ అందించిన సేవలను వివరించారు. అనంతరం నాయక్ ను కేంద్ర మంత్రి సన్మానించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# పట్టణంలో హోరెత్తిన హనుమాన్ శోభయాత్ర..

### భక్తులను ఆకట్టుకున్న కళాబృందం..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం రాత్రి అంగరంగ వైభవంగా హనుమాన్ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జై శ్రీరాం.. జై హనుమాన్.. అంటూ నినాదాలు పట్టణంలోని పురవీదులు పిక్కటిల్లాయి. ఈ శోభయాత్రలో ఒగ్గు కళాకారులు, భరతనాట్యం, మహిళా కొలాటాలు,



బోనాలు, మహిళా చెప్పుల వాయిద్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ సిద్దయోగి స్వామి చైతన్య ఆనంద మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మన భారతదేశం విశ్వ గురువు స్థానంలో ఉండబోతుందని, ఎందుకంటే మొన్న జరిగిన పల్హామా దాడిని చాలా చాకచాక్యంగా మన ప్రధాన తిప్పికొట్టాడని, మనమందరం కలిసి పాకిస్థాన్ స్మశానంగా మార్చాలని ఇలాంటి స్ఫూర్తితో



ముందుకు నడుస్తామని దానికి ప్రతి హనుమాన్ మాలధారణ స్వామి సమయంలో కాకుండా నిత్యం హనుమాన్ స్వాముల వివరించాలని భారతదేశాన్ని పొగుడుతూ ఆయన మాట్లాడిన తీరు పలువురిని ఉత్తేజానికి గురి చేసాయి. నాటికి నేటికి భారతదేశాన్ని కాపాడడానికి హనుమాన్ వేషదేరణలో ఎవరు ఒకరు వచ్చి మన భారతదేశాన్ని ఎల్లవేళలా కాపాడుతారని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆకుల రాజేందర్, పొనగంటి మల్లయ్య, కర్ర సుబ్బారావు, సరిమల్లె జయేందర్ గురుస్వామి, పొనగంటి సంపత్, సామాల పాపయ్య, ఉద్దుల మహేందర్, తిరుపతి, పొనగంటి రవి (పిజెఆర్), బచ్చు శివన్న, ఎబూషి శ్రీనివాస్, కొలకాని రాజు, టంగుటూరి రాజ్‌కుమార్, శ్రీరాం శ్యాం, సంపెల్లి సంపత్‌రావు, ఇటుకల స్వరూప, నిరూపరాణి, సాయిని రవి, పాకాల రవీందర్‌లతో పాటు వేలాది మంది భక్తులు, పలువురు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా పోలీస్ స్టేషన్‌కు తనిఖీ చేసిన ఎసిపి..

కమలాపూర్ , ప్రభాతవార్త: కమలాపూర్ మండలంలోని పోలీస్ స్టేషన్‌ను ఖాజీపేట ఎసిపి ప్రశాంత్‌రెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి, తగు సూచనలు చేసారు. సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని కేసులను దర్యాప్తు చేసి డాక్యుమెంట్ చేస్తున్న తీరు నిర్ధారించడానికి పోలీస్ స్టేషన్ రికార్డులను సమీక్షించారు. సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను విని, మార్గదర్శకత్వం మద్దతు అందించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేసారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

మునుగోడు, మే 18 ప్రభాత వార్త: మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీర్తిశేషులు రామసహాయం శేఖర్ రెడ్డి లలిత దంపతుల పెద్ద కుమారుడు హేమంత్ కుమార్ రెడ్డి వివాహం నాగలక్ష్మి తో ఆదివారం



మిర్యాలగూడలోని ఏఆర్సీ గార్డెన్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి రామసహాయం శేఖర్ రెడ్డి అభిమానులు, కుటుంబ బంధువులు, రాజకీయ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వేగంపేట సిఐ ఏరుకొండ సీతయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, మాధగోని యాద య్య, ఏరుకొండ అంజయ్య, జాల వెంకన్న, తాటికొండ సైదులు, జీడిమడ్ల బాబు, ఏరుకొండ శ్రీనివాస్, దేశరాజు వెంకటేశ్వర్లు, జీడిమడ్ల జలంధర్, గండు లక్ష్మయ్య, పాలకూరి అంజయ్య, ఎండి అన్వర్, తీర్వారి ఆంజనే యులు, పాలకూరి శేఖర్, పాలకూరి నరసింహ, కొమ్ముసేని పద్మారావు, ఎస్.కె హుస్సేన్, ఎరుకొండ వెంకన్న, ఎస్.కె అక్బర్ ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

చింతపల్లి,18మే,ప్రభాతవార్త: గ్రామస్థాయిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతానికి కృషి చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామంలో గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా బాధ మల్లేష్, సహాయ కార్యదర్శిగా జక్కుల లింగం, నారిమళ్ల క్రిస్టఫర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు, జక్కుల సత్తయ్య, వరికుప్పల రామకృష్ణ, జక్కుల మల్లేష్, రాములు, పాపయ్య, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## కరెంట్ మోటర్ల కాపర్ వైర్ చోరీ..

కమలాపూర్, ప్రభాతవార్త: కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన రైతులు కుమ్మరి శ్రీకాంత్, కుమ్మరి సాంబయ్య గోల్కొండ అనిల్, గోల్కొండ రమేష్,



ఉడుతబోయిన కొమురయ్య మొట్లపల్లి రాజేందర్ గోల్కొండ శంకరయ్య, జెరిపోతుల భిక్షపతిలకు చెందిన 10 కరెంట్ మోటర్ల కాపర్ వైర్‌ను గుర్తుతెలియని దుండగులు శనివారి రాత్రి మోటర్లను పగులగొట్టి దానలో ఉన్న కాపర్ వైర్‌ను సుమారు 43కిలోలు దాని విలువ సుమారు 22వేలు వరకు ఉంటాయని గుర్తు తెలియని వ్యక్తులు చోరి చేసారని వారు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. ఎసిపి ప్రశాంత్‌రెడ్డి నేరం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, నేరాన్ని చేదించడానికి సిఐకి, పోలీసులకు పలు సూచనలు చేసారు.

## ఎస్ఆర్ కె డెయిరి ఆధ్వర్యంలో పుస్తె, మట్టెలు అందజేత...

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని వెల్ది గ్రామంలో పినమల్ల రజిత శ్రీనివాస్ కూతురు మానస వివాహం ఆదివారం జరిగింది. ఎస్ ఆర్ కె డెయిరీ



ఆధ్వర్యంలో పెళ్లి కూతురుకు పుస్తే, మట్టె లను పాడి రైతు కుటుంబానికి ఎస్ ఆర్ కె డెయిరీ చైర్మన్ బండారి మారుతి ఆదేశాల మేరకు అందించడం జరిగిందని సీఈఓ రాజేంద్రరావు, జీఎం రమేష్ రెడ్డి తెలిపారు. అనంతరం పెళ్లికూతురును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సతీష్ రెడ్డి, జమ్మికుంట మేనేజర్ విష్ణువర్దన్ రెడ్డి, రూట్ సూపర్వైజర్ సంతోష్ ఆదర్శ్, సెంటర్ నిర్వాహకులు శ్రావణ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# భూ భారతి అవగాన సదస్సును జయప్రదం చేయాలి

గట్టుప్పల్,18మే,ప్రభాతవార్త: ఈ నెల 19న గట్టుప్పల్‌లో నిర్వహించే భూ భారతి అవగాన సదస్సును జయప్రదం చేయాలని రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2020, సెప్టెంబర్ 9న తాత్కాలికంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకువచ్చిందని, ఆదే సంవత్సరం సెప్టెంబర్ 19న అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఈ చట్టం భూ సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పినా, ఇందులో ఉన్న లోపాల వల్ల లక్షల మంది పాస్ పుస్తకాలకోసం కోర్టు చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. కాగా ఈ చట్టంలో లోతుగా విశ్లేషిస్తే మరిన్ని మార్పులు చేయాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తుందని, రైతుల సమస్యలు సమర్థవంతంగా పరిష్కరించకపోతే ,ధరణిలానే విఫల చట్టంగా మిగిలిపోతుందని హెచ్చరించారు. ఈ నెల 19న గట్టుప్పల్‌లో నిర్వహించే భూ భారతి అవగాన సదస్సుకు రైతులు, కూలీలు, కార్మికులు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# 28న తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

**- ఉద్యమకారులు భారీగా తరలి రావాలని పిలుపు**

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 28న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారులకు ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రతి తెలంగాణ ఉద్యమ నాయకులు, నాయకు రాలు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి రాష్ట్ర మంత్రివర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబు , పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ,ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ , చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ,పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తదితర ప్రముఖులు హాజరవుతారని అదేవిధంగా జిల్లాలో ఉన్న ఉద్యమకారులు భారీగా తరలి వచ్చి తమ ఐక్యతను తెలియజేయమని కోరారు జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , చర్లపల్లి సురేష్ గౌడ్ , పలకల నరసింహా రెడ్డి , నూతి శంకర్ ,కందుల అశోక్ ,పబ్బ తిరుపతి గౌడ్ , వేల్పుల కుమార్ , బూరుగుపల్లి పుల్లారెడ్డి , లక్ష్మయ్య పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట తొ భూసారం పెంచుకోండి

**అందుబాటులో జీలుగ, జనుము ఏవో భాస్కర్**

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలో 50 శాతం ప్రభుత్వ రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటు లో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా ఏవో భాస్కర్ మాట్లాడుతూ భూమిలో సారాన్ని పెంచేందుకు అనువైన పచ్చిరొట్ట పంట జీలుగ ,జనుము విత్తనాలు మండలం లో అందుబాటు లో ఉన్నాయి కావల్సిన రైతులుమీ యొక్క భూమి పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ , ఫోన్ నంబర్ లతో సంప్రదించవలసిన కేంద్రాలు 1. డీసీఎంఎస్ పోత్కపల్లి లో,2. ఆగ్రో స్ కనగర్తి లో 3. డిసిఎంఎస్ 2 ఓదెలలో4. డీసీఎంఎస్1 ఓదెలలో కేంద్రాలలో సంప్రదించాలనిజీలుగ 30 కిలోల ఒక బస్తా సబ్సిడీ ధర 2137.50/30 2 ఎకరా ల కు సరిపోతుందనిజనుము 40 కిలోల ఒక బస్తా సబ్సిడీ ధర 2510/40 220 నుండి 300ఎకరాలకు సరిపోతుందనిపచ్చిరొట్ట ఎరువులు వాడడంతో భూసారాన్ని కాపాడుకోవచ్చని ఏవో భాస్కర్ రైతులకు సూచించారు.

## యాదవ కులస్తులను గాలికి వదిలేసిన ప్రభుత్వం

**జాతీయ అధ్యక్షులు రాములు**

**గొర్లు,మేకలు చనిపోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం**

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం రాష్ట్రంలో 16 శాతం జనాభా ఉన్న యాదవుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాములు ఆరోపించారు పెద్దపల్లి జిల్లాలో పర్యటించిన ఆయన ముందుగా యాదవ యూత్ రాష్ట్ర నాయకుడు పెగడ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు ఇటీవల ఈదురుగాలులతో కురిసిన వర్షానికి కరెంటు తీగలు తెగిపడి 26 గొర్రెలు మేకలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయిన ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన వేల్పుల రాజ కొమురయ్యకు 10 వేల పరిహారాన్ని అందజేశారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో యాదవులకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. ఏడాది గడుస్తున్న కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని తెలిపారు. అలాగే నామినేట్ పదవుల్లో యాదవులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఇతర కార్పొరేషన్ పదవుల కేటాయింపులో యాదవులను పట్టించుకోవడంలేదని యాదవులను పట్టించుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని యాదవులకు వెంటనే యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 5 వేల కోట్ల నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ తోపాటు జిల్లా , మండల యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన నిలబడి గళమెత్తితే వ్యక్తిగత విమర్శలకు దిగితే సహించేది లేదు

**బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, దీంతో రైతులు పడుతున్న ఇబ్బందులపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి రైతుల పక్షాన నిలబడి స్థానిక ఎమ్మెల్యేను, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తే కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలకు దిగుతున్నారని, దీన్ని ఎంత మాత్రం సహించబోమని బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ హెచ్చరించారు. ఆదివారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, కొనుగోలు చేసిన ధాన్యానికి గ్రేడింగ్ నిర్ణయించడంలో జాప్యం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల తరఫున సమస్యలను బీజేపీ నాయకుడు సురేష్ రెడ్డి ప్రస్తావిస్తే, వాటికి సరైన సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులు ప్రజలకు, రైతులకు జవాబుదారీగా ఉండాలని శ్రీనివాస్ హితవు పలికారు. తమ తప్పులను సరిదిద్దుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే, వాటికి ప్రతివిమర్శ చేయాలి లేదా సమస్యలను పరిష్కరించాలి తప్ప అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. అలా చేయని పక్షంలో సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సురేష్ రెడ్డి ఒక రైతుగా, ప్రజా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటారని, ఆయన రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. అసత్య ఆరోపణలు, వ్యక్తిగత దూషణలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలులో జాప్యం, గ్రేడింగ్‌లో జరుగుతున్న అవకతవకల గురించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని రైతులు ఆసరి ఎర్రయ్య,గజే భాస్కర్ రెడ్డి తెలిపారు. తమ గోడును ఆలకించిన సురేష్ రెడ్డి ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, పత్రికల ద్వారా వెలుగులోకి తెచ్చారని తెలిపారు. అయితే, రైతుల పక్షాన నిలబడిన సురేష్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ధోరణి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు రైతులు సూచించారు. ఈ సమావేశంలో తీగల అశోక్ గౌడ్, కాల్వల శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి సంతోష్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి సంపత్, గాజా భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, యాతం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీ స్పందన మోడల్ స్కూల్‌లో 1997 98లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక సిఇఆర్ క్లబ్‌లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు పంజాల రాజమౌళి, సమ్మిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ బ్యాచ్‌కు చెందిన కృష్ణ ముంబైలోని ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీకృష్ణుని బోధన చేస్తున్నందుకు వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, వసంత, వనజ, శారద, రమాదేవి, కవిత, మమత, నాగమణి, విజయ, సదానందం, కృష్ణ, జ్యోతిర్మయి, సతీష్, మంగ,బూడిద సమ్మయ్య, శ్రీలత, జగన్, శ్రీనివాస్, సారయ్య, తెలుగు ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ రావు, 40 మంది పూర్వ విద్యార్థులు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని అశోక్ నగర్‌లోని జమా మసీద్‌లో మసీద్ కమిటీ ఆధ్వర్యంలో భవ్య కంటి ఆసుపత్రి డాక్టర్ ఆర్.భవ్య సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి పైగా పాల్గొనగా, వారికి డాక్టర్ ఆర్.భవ్య కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, ప్రధాన కార్యదర్శి ఎండి.ఫయాజ్ అలీ, కార్యవర్గ సభ్యులు ఎండి.నవాబ్, ఎండి.ఘని, ఎండి.రఫీ, హాకీం, ఎండి.యాసిన్, ఎండి.మౌలానా, ఎండి.అబిద్, ఎండి.ముత్తల్లిబ్, ఎండి.షహీద్ తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ఎల్‌బినగర్‌లోని నవోదయ శిశు విద్యాలయం 1990 2000లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మార్కండేయ కాలనీలోని ఆధ్యా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత అందరూ ఒక చోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మొక్క రాజయ్య, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు కొప్పుల నరేష్ కుమార్, గోసిక నరేష్, దోనూరి రాజు తదితరులున్నారు.

# మల్యాలలో గాయత్రి అర్బన్ బ్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల, ప్రభాతవార్త :



మల్యాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ను ఆదివారం చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రారంభించారు, ఖాతాదారులకు అందుబాటులో విస్తృత సేవలు అందించేందుకు గాయత్రి బ్యాంక్ తమ 64వ శాఖ మల్యాల లో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు చైర్మన్ ముత్యాల లక్ష్మారెడ్డి, సీఈవో వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఖాతాదారుల ఆధారాభిమానాలతో జగిత్యాల కేంద్రంగా మల్టీ స్టేట్ బ్యాంకు సేవలను తెలుగు రాష్ట్రాలలో 63 బ్రాంచీలలో 8 లక్షల 5324 ఖాతాదారులకు సేవలు అందిస్తున్నామని, జగిత్యాల జిల్లాలో ఇప్పటికి 9 బ్రాంచీలు ఉన్నాయని, వినియోగదారుల చెంతకు సేవలందించేందుకే లక్ష్యంగా మల్యాల లో నూతన బ్రాంచి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, జనరల్ మేనేజర్లు శ్రీలత, రామ్ సత్యనారాయణ, రవీందర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణారెడ్డి, రీజనల్ మేనేజర్ తిరుపతి, ప్రవీణ్, వంశీకృష్ణ నూతన బ్రాంచ్ హెడ్ ఎమ్,ఏ రహీం, జగిత్యాల మేనేజర్ భాస్కర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లీశ్వరి, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, మాజీ జెడ్పిసి కొండ పలకల రామ్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ పాల్గొన్నారు, అనంతరం ఆగంతం వంశీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాలక్ష్మి టింబర్ డిపోను ఎమ్మెల్యే సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ,మండల యువజన అధ్యక్షులు శనిగరపు తిరుపతి ,మేక లక్ష్మణ్ ,కంచర్ల లక్ష్మణాచారి, గుర్రం వెంకన్న ,నరసింహారెడ్డి ,సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి ,తాటిపాముల జగదీశ్వర్, శ్రీనివాస్, బట్టు విజయ్ ,కోరేపు వెంకటేష్ ,కటుకూరి ప్రశాంత్, నాగులపేట సంజీవ్, కొ లకాని మారుతి, కనకట్ల జలంధర్, ముదాం మల్లేశం ,మిలిటరీ శీను, నక్క అనిల్, గడి అనిల్, కటకం వినయ్, ఎండి ఇ మామ్, ప్రసాద్, శ్రీ కోటి శ్రీకాంత్, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధం

### మల్యాల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండల రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలైనా జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మల్యాల మండల వ్యవసాయ అధికారి కె చంద్ర దీపక్ ఆదివారం తెలిపారు. జీలుగా విత్తనాల బ్యాగ్ ధర రూ,4275 కాగా 50 శాతం ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందన్నారు, మండలంలోని మల్యాల, పోతారం, నూకపల్లి, తక్కలపల్లి ప్రాథమిక సహకార సంఘాలు, మల్యాల డిసిఎంఎస్, మల్యాల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని , కావలసిన రైతులు మల్యాల, నూక పల్లి, తక్కలపల్లిలోని రైతు వేదికల వద్ద సంబంధిత ఏ ఈ ఓ ల ను సంప్రదించి రైతు పట్టాదారు పాస్ బుక్ ,ఆధార్ కార్డు జీరాక్స్, మొబైల్ నెంబర్ వివరాలను అందజేసి పర్మిట్ పొంది విత్తనాలు అందుబాటు ఉన్న కేంద్రాల వద్ద పొందవచ్చునని వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

### బోరు బావికి భూమి పూజ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినిపల్లి, ప్రభాతవార్త:



బోయినిపల్లి మండలం రామన్నపేటలో త్రాగు నీటి కొరత ఉందని గత వారం రోజుల క్రితం రామన్నపేట గ్రామస్తులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను ఆయన నివాసంలో కలుసుకొని తాగునీటి సమస్య వివరించగా త్వరలోనే బోరు వేయిస్తానని మాట ఇచ్చి వారం లోపే మాట ఇచ్చిన విధంగానే శనివారం రామన్నపేట గ్రామానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వచ్చి బోర్ బావి వద్ద కొబ్బరికాయ కొట్టి బోర్ ను ప్రారంభించారు. ఆయన ఇంత త్వరగా స్పందించటం పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మీనాక్షి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



నగరంలోని మీనాక్షి సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ మేరకు ఎస్ఆర్ఆర్ డిగ్రీ పీజీ కళాశాలలో ఆదివారం ఉదయం వాకర్స్ కు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు షుగర్ బిపి ఇతరత్రా వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు సుమారు 500 మందికి పైగా వాకర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు మీనాక్షి ఆసుపత్రి అందిస్తున్న సామాజిక సేవలను పలువురు కొనియాడుతూ వైద్యులను వారి సేవలను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవికుమార్ డాక్టర్ పవన్ కుమార్ సదానందం ఆస్పత్రి ఇంచార్జ్ ఎడ్ల కిషోర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాసం

గంగాధర. ప్రభాత వార్త:



గంగాధర మండల కేంద్రంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపు లో భాగంగా ఆదివారం గంగాధర వర్సెస్ కొడిమ్యాల అండర్ 15 లో భాగంగా లెదర్ బాల్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది.మొదట టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న కొడిమ్యాల జట్టు గంగాధర జూనియర్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసారు అనంతరం బ్యాటింగ్ చేసిన కొడిమ్యాల జట్టు 11.3 ఓవర్లలో 115 పరగులు చేసి గెలుపొందారు.ఈమ్యాచ్ కి ప్రైజ్ లు స్పానర్స్ చేసిన పులిచర్ల శశి కిరణ్ గెలపొందిన కొడిమ్యాల జట్టుకు బహుమతులు ప్రదానం చేసిన గంగాధర మాజీ సర్పంచ్ వైద రామానుజం, సింగిల్ విండో డైరెక్టర్ జారతి సత్తయ్య, యువ నాయకులు ఠాగూర్, కోచ్ గంట విజయ్. కట్ల శ్రీనివాస్, ఉపేందర్, రామకృష్ణ,లవకుమార్,మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేటి నుండి భూముల రీ సర్వే ప్రారంభం

### బీర్పూర్ మండలం నుండి పైలట్ ప్రాజెక్టు లో కోమన్ పల్లి గ్రామం ఎంపిక

### గ్రామానికి రాబోతున్న సర్వాయర్లు రెవెన్యూ అధికారులు

బీర్ పూర్ ,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కోమన్ పల్లి గ్రామం భూముల రీ సర్వే పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేయబడింది. రాష్ట్రంలో మొత్తంగా ఐదు గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా భూముల రిసర్వే చేపడుతున్న సందర్భంగా జగిత్యాల జిల్లా లోని కోమన్ పల్లి గ్రామాన్ని భూముల రీ సర్వే కోసం ఎన్నుకున్నారు. ఈరోజు నుండి గ్రామంలో సర్వయర్ల బృందం రెవిన్యూ బృందం కలిసి భూముల రిసర్వే చేపడతారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని పైలెట్ పద్ధతిలో భూముల రీ సేర్వే కు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది . కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడ్రనైజేషన్ ప్రోగ్రాం మార్గదర్శకాలకు అనుగుణంగా డ్రోన్లు లేదా ప్యూర్ గ్రౌండ్ ట్రూత్ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడిన గ్రామంలో సర్వే నిర్వహించనుంది.

## బిజెపి నూతన కమిటీ ఎన్నిక

*మాడుగులపల్లి, మే 18ప్రభాత వార్త*

భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, ఆదేశాల మేరకు, మండల ఇన్చార్జి సజ్జల నాగిరెడ్డి సమక్షంలో, బీజేపీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి, మండల నూతన కార్యవర్గ కమిటీ ని, ఎంపిక చేసి ప్రకటించడం జరిగిందని తెలిపారు.మండల ఉపాధ్యక్షులుగా ఉయ్యాల పాండు, చిట్లింకి మల్లేష్, నంద్యాల శ్రీను, ఆవుల చంటి, మండల ప్రధాన కార్యదర్శిగా వేముల లక్ష్మణ్,మండల కోశాధిగా ఉయ్యాల వెంకటేశ్వర్లు, లను నియమించి నట్లు మాడుగులపల్లి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి తెలిపారు.

## మాజీ సర్పంచి సతీమణి మృతికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

ప్రభాత వార్త ,ఎలిగేడు :



ఎలిగేడు మండలం లాల పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచి మీసరగొండ మల్లేశం సతీమణి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించాడు వీరి వెంట మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు నాయకులు బద్దం తిరుపతిరెడ్డి బసంపల్లి రాజేశం బసంపల్లి వినోద్ కిష్టయ్యలు ఉన్నారు.

## గ్రామాభివృద్ధిలో కలిసికట్టుగా ఉండాలి

### ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, మే 18:**

గుడి నిర్మాణంలో కలిసికట్టుగా పనిచేసిన చల్మారెడ్డి గూడెం గ్రామస్తులు గ్రామాభివృద్ధిలో కూడా కలిసికట్టుగా ఉండాలని సాగ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి రామాలయ విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంత మంచి రాతి ఆలయం నిర్మించిన గ్రామ ప్రజలను, పెద్దలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పార్టీలకు కులాలకు అతీతంగా ముందుకు రావాలని చల్మా రెడ్డి గూడెం అభివృద్ధిలో అందరూ కూడా ఇదే విధంగా పాల్గొని సహకరించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు జై వీర్ రెడ్డిని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనుముల మండలం పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి రావుల చినబిక్షం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి రావుల రాంబాబు యాదవ్ , నల్గొండ జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, హజారి గూడెం మాజీ సర్పంచ్ కుంటి గొర్ల శ్రీనివాస్ యాదవ్, చేగొండి కృష్ణ యాదవ్, రామాలయ భక్తులు గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీ ఎంపీ బడుగుల: బుసిరెడ్డి అనుముల మండలం చల్మారెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి లు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్, పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, సైదయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్

- నైపుణ్యం గల క్రీడాకారులకు సహాయ, సహాయ సహకారాలు
- బావుసాయిపేట మాజీ సర్పంచ్ కెంద గంగాధర్
- నిజామాబాద్ గ్రామంలో ప్రారంభమైన కెపిఎల్ క్రికెట్ టోర్నీ

కొనరావుపేట, ప్రభాతవార్త:



విద్యార్థులు, యువత క్రీడలపై కూడా దృష్టి సారించాలని, క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బావుసాయిపేట మాజీ సర్పంచ్ కెంద గంగాధర్ అన్నారు. కెఎంసిఎ ఆధ్వర్యంలో కెపిఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ నిజామాబాద్ గ్రామంలో ప్రారంభం అయ్యింది. మండలంలోని అన్ని గ్రామాల ప్లేయర్లు కలిసి 10 జట్లుగా ఏర్పడి ఈ టోర్నీలో పాల్గొంటున్నారు. ప్రతి టీంలో అన్ని గ్రామాల క్రీడాకారులు ఉండేలా టీంలను రూపొందించారు. ఈ టోర్నమెంట్‌కు మాజీ సర్పంచ్ కెంద గంగాధర్ స్పాన్సర్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. తనకు తానుగా ముందుకు వచ్చి ప్రతి సంవత్సరం కెఎంసిఎ ఆధ్వర్యంలో టోర్నమెంట్‌ను తన సొంత ఖర్చులతో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. నైపుణ్యం గల



క్రీడాకారులకు ఎల్లప్పుడూ సహాయ, సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఆసక్తి గల క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకుంటే భవిష్యత్ బంగారుమయంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ తిరుపతి, మల్యాల దేవయ్య, కదిరి శ్రీనివాస్, అనుపాటి భూం రెడ్డి, మహేందర్, మెరుగు లక్ష్మణ్, మల్లేశం, రవీందర్, జగన్, ఇన్‌ఛార్జి ఎస్ఐ రాహుల్ రెడ్డి తదితరులున్నారు.

# మంత్రుల భద్రత దృష్ట్యా కొనుగోలు చేశాం

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో ఆదివారం రోజున రుద్రంగి కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించగా. మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి మాట్లాడుతూ శుక్రవారం రోజున రుద్రంగి గ్రామంలో మంత్రుల పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద ఉన్న వడ్లను డీసీఎంఎస్ ద్వారా వడ్లు కొనుగోలు వేగంగా జరపడం జరిగినది ఎందుకనగా మంత్రుల భద్రత దృష్ట్యా కొనుగోలు చేశాం. అక్కడున్నటువంటి పరిస్థితులకు అనుకూలంగా వడ్లను కాంటా పెట్టించి తాటీ పత్రిలు తీయించడం జరిగింది. తప్ప మరొక టీ కాదు ప్రతిపక్ష నాయకులు మంచి సూచనలు సలహాలు ఇవ్వాల్సింది గా తెలియజేశారు. గతంలో ప్రభుత్వం మే డే తర్వాత పది రోజులకు ప్రారంభమైంది కొనుగోలు. ఇప్పుడు మే డేకు ముందు పది రోజులు ముందు కొనుగోలు ప్రారంభం చేయడం జరిగింది. అంటే ఆ డేట్కు ఈ డేటుకు చూస్తే అప్పుడు కేవలం 20 లారీలు వెళ్ళింది. ఈ ప్రభుత్వం కొనుగోలు ఇప్పటివరకు 150 లారీల నుంచి 170 లారీల వరకు జోకడం జరిగింది. ప్రతిపక్ష సభ్యులు గమనించాల్సింది అదేవిధంగా మహిళలు రైతులు కూడా ఈ యొక్క వడ్లు కొనుగోలు కేంద్రాలు ఎంత తొందరగా జరుగుతున్నాయో మరి గౌరవనీయులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో ఇంత తొందరగా వడ్లు కొనుగోలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, తరె లింగం, మాడిశెట్టి అభిలాష్, దయ్యాల శ్రీనివాస్, సునీల్, అక్కని పెల్లి శ్రీనివాస్, ఎర్రర అరవింద్, గండి అశోక్,చెలుక ల.శ్రీనివాస్, పండుగగంగాధర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం

కొనరావుపేట, ప్రభాతవార్త:

కొనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు కౌడగాని వెంకటేష్, న్యాత నవీన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ మాట్లాడుతూ ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకి రోజు రోజుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక మోడీ సర్కారు రాహుల్ గాంధీ పర్యటనలను అడ్డుకోవడం సిగ్గు చేటని అన్నారు. బీహార్ రాష్ట్రం దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్‌లో దళిత విద్యార్థులను రాహుల్ గాంధీ కలవనీయకుండా కేంద్ర పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకొని రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. బిజెపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన రాహుల్ గాంధీకి దేశ ప్రజల్లో వస్తున్న ఆదరణను పోగొట్ట లేవని స్పష్టం చేశారు. త్వరలోనే మతతత్వ బిజెపి పార్టీకి దేశ ప్రజలు సరైన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసులను వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాబోయే రోజుల్లో బిజెపి నాయకులను బయట తిరగనివ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు వెంకటేష్, యూత్ నాయకులు



అబ్బసాని దినేష్, వడ్డెపల్లి మధు, ములిగే నవీన్, గడిపల్లి వినయ్, మాసం జనార్దన్, వేణు రెడ్డి, గొల్లపల్లి నవీన్, శేషు, పాకాల వినయ్, రాజు, గొట్టే ఉదయ్ తదితరులున్నారు.

# క్యాన్సర్‌తో మృతిచెందిన కారోబార్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

చందుర్తి మే 18 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మూడపల్లి గ్రామ పంచాయతీ కరోబార్ కొమ్ము చరణ్ రాజ్(38) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ గత ఐదు రోజుల క్రితం మృతిచెందగా బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన పలువురు ఇప్పటికే ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఆదివారం చరణ్ రాజ్ కు డిగ్రీ స్నేహితులు రూపాయల 16 వేల ఆర్థిక సహాయం అందజేశారు. చరణ్ రాజ్‌కు ఆర్థిక సాయం అందజేసిన తోటి స్నేహితులను గ్రామస్తులు అభినందించారు.



# వేములవాడ వార్త

## హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలంలోని ధర్మారంలో గల శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం ఆదివారం జరిగింది. బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాలకర్‌బాలాజీ మాట్లాడుతూ ఈ నెల 22న జరుగనున్న ఏక్తా యాత్రను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, హిందూ పాల్గొని ఈ యాత్రను విజయవంతం చేయాలని, హిందువుల సత్తా చాటాలని, హిందూ యువత అంతా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఏక్తా యాత్ర ఎలా ఉండాలంటే జాతరకు వెళ్తే ఎలా ఉంటుందో అలా ఉండేలా హిందూ యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల మండల ఇన్‌ఛార్జి, రాష్ట్ర కౌన్సెల్ మెంబర్ ఓలా కృష్ణ స్వామి, బరుగోని సురేష్, ఎడ్ల సుభాకర్, తీగల రవీందర్ గౌడ్, వేల్పుల తిరుపతి, బూత్ అధ్యక్షులు వేల్పుల మైపాల్, మల్లేవం, విజయ్, శ్రీనివాస్, ఎగ్గే మల్లేశం, నోముల భాస్కర్ రెడ్డి, పాలకుర్తి శ్రీనివాస్ తదితరులున్నారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకకు హాజరైన చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఊరడి రవి నూతన గృహప్రవేశ వేడుకకు ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ ్మనరసింహారావు హాజరయ్యారు. రుద్రంగి గ్రామంలో అంబటి లింగం కుమారుడు అంబటి కృష్ణ రేఖప్రియ విహవా వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, సెస్ డైరెక్టర్ గంగారాం, సీనియర్ నాయకులు గంగం మహేష్, గ్రామశాఖ అధ్యక్షులు కమలాకర్, నాయకులు మంచే రాజేశం, చెప్యాల గణేష్, ఉప్పులూటీ గణేష్, ఆకుల గంగాధర్, దుబ్బ రవి, తలారి నర్సయ్య, అల్లూరి గంగారెడ్డి, నర్సయ్య, సత్తయ్య, గంగారెడ్డి, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్ష

కొత్తగూడెం, మే 18 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ లో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీ (ఈ2గ్రేడ్) మరియు జూనియర్ ఆఫీసర్ (అకౌంట్స్)( ఈ1గ్రేడ్) పోస్ట్ ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష నిర్వహించారు. ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది.

## భక్తుల రద్దీ పెరుగుతున్న వేళ అదనంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*కాళేశ్వరం, మే 18, ప్రభాతవార్త*



భక్తుల రద్దీ పెరుగుతున్న సందర్భంగా అదనంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి ఘాట్, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించు త్రివేణి సంగమం, ఆరోగ్య శిభిరం, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయం, పుష్కర విధులు నిర్వహించు సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజన శాల తదితర ప్రాంతాలల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్నదని, రేపటి వరకు అదనంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పుష్కర స్నానానికి భక్తులు వెళ్లేందుకు అదనంగా తాత్కాలిక రహదారి వేయాలని తెలిపారు. భక్తులు వ్యర్థాలు వేసేందుకు అదనంగా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని డిపిఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా భక్తులను ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. సంగమ ప్రాంగణం మొత్తం డర్టీగా ఉందని, సాయంత్రం మళ్ళీ వస్తాను అప్పటీ వరకు మొత్తం పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. సంగమ ప్రాంతంలో అపరిశుభ్రత లేకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్, డిపిఓకు వాకిటాక్ ద్వారా సూచించారు. పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని అదనపు సిబ్బంది ఏర్పాటు ద్వారా వ్యర్థాలను తొలగించాలని మళ్ళీ వస్తాను మార్పు రాకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. భక్తుల రద్దీ పెరుగుతున్నదని దేవస్థానంలో స్వామి దర్శనానికి క్యూ లో ఉన్న భక్తులను దర్శనానికి ఎంత సమయం పడుతుందని అడిగి తెలుసుకున్నారు. భక్తులకు దర్శనం త్వరగా అయ్యేలా చూడాలని దేవస్థానం సిబ్బందిని ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు మంచినీళ్లు అందించాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. భద్రత, శుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

## కాలేశ్వరంలో భక్తి రసం ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రారంభం

*కాళేశ్వరం, మే 18, ప్రభాతవార్త*

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం భాగవత భక్తి రసం ఆధ్యాత్మిక ప్రవచనం ప్రారంభం అయినట్లు తెలిపారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో పుష్కరాల సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాని అన్నారు. ఆదివారం నుండి మూడు రోజుల పాటు ప్రసిద్ధ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, టీవీ జ్యోతిష్య శాస్త్ర ఆధ్యాత్మిక పండితులు శ్రీ పాలేపు చంద్రశేఖర శర్మ ప్రవచనాలు ప్రారంభమయ్యాయి."భాగవత భక్తి రసం" అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, భక్తి మార్గం, ధర్మం, నైతిక విలువల ప్రాధాన్యతలపై శ్రద్ధాజనులకు లోతైన సందేశాలు అందించారు. దేవస్థాన ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఈ ప్రవచనాన్ని ఆస్వాదించారు.ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఈ కార్యక్రమ ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. మరో రెండు రోజుల పాటు ఈ ప్రవచనాలు ప్రతిరోజూ సాయంత్రం నిర్వహించబడతాయని ఈఓ. మహేష్ తెలిపారు.



# సరస్వతి పుష్కరాలలో పోటెత్తిన భక్తులు

**జనసంద్రంగా మారిన కాళేశ్వరం దారులు, వాహనాలు కాళేశ్వరం వైపే.. శని, ఆదివారాలలో కొనసాగిన భక్తుల ప్రవాహం**

*కాళేశ్వరం, మే 18, ప్రభాతవార్త*





నాలుగో రోజూ కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాలకు పోటెత్తిన భక్తుల ప్రవాహం పెరిగిపోయింది. పుష్కరాలకు తరలి వస్తున్న భక్తులు జనసంద్రంగా మారిపోయారు. కారులన్ని కాళేశ్వరం వైపే కొనసాగాయి.త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చత్రియాయుధం త్రిజన్మ పాపసంహారం ఏకబిల్వం శివార్పణం...త్రిలింగ క్షేత్రం, త్రివేణి సంగమ తీరానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. సరస్వతి పుష్కరాల్లో 4వ రోజు ఆదివారం ఉదయం నుండే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్త జనం కాళేశ్వరం క్షేత్రానికి చేరుకున్నారు. శనివారం ట్రాఫిక్ జామ్ కావడంతో ఎదురైన ఇబ్బందులు తిరిగి పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాహనాల రాకపోకలు సాగాయి. సైకత లింగాలు... సరస్వతి అంతర్వాహిని నది పుష్కరాలను పురస్కరించుకని భక్తులు త్రివేణి సంగమ తీరాన పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం గంగమ్మ ఒడిలో జంగమయ్యను ఆరాధిస్తున్నారు. సైకత లింగాలను తయారు చేసుకున్న భక్తులు శివ నామస్మరణలో చేస్తూ భక్తిని చాటుకుంటున్నారు. నది తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించిన తరువాత నదీ తీరంలోనే సైకత లింగాలను తయారు చేసి శివుడిని ప్రత్యేకంగా పూజించే ఆనవాయితీని పాటిస్తారు. అనంతరం త్రివేణి సంగమాన్ని పూజించి దీపారాధన చేసి గంగమ్మకు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆ తరువాత సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన 17 అడుగుల ఏకాశిల సరస్వతి మాతను, శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామిని, శుభానంద దేవిని, సరస్వతి మాతను దర్శించుకుంటున్నారు. ఆధ్యాత్మికతతో ఉట్టిపడుతున్న త్రివేణి సంగమ తీరం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. మొంటెల వాయినం... పుష్కరుడు సంచరించే వేళ ముత్తయిదులు మొంటెల వాయినం మొక్కులు తీర్చుకుంటున్నారు. సుభాషిణీలకు సాంప్రాదాయ బద్ధమైన ఆచారంలో భాగంగా మొంటెల వాయినాలు ఇస్తూ దీర్ఘ సుమంగలిగా ఉండేలా దీవెనలు అందుకుంటున్నారు. ఏరియల్ సర్వే...త్రివేణి సంగమ క్షేత్రమైన కాళేశ్వరంలో భక్తుల రద్దీ కొనసాగుతున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. గగనంలో సంచరిస్తూ నది తీరం, వాహనాలు రాకపోకలతో పాటు ఏర్పాట్లు తదితర సేవలను పర్యవేక్షి ంచారు.



# ధాన్యం కాంటాలు వేగవంతంగా చేయాలి

**-కలెక్టర్ సత్యశారద**

*చెన్నారావుపేట, మే 18, ప్రభాతవార్త*



ఏమాత్రం జాప్యం లేకుండా ధాన్యం కాంటాలు వేగవంతంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. చెన్నారావుపేట మండలాన్ని కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగ సందర్శించారు. మండలంలోని ముగ్ధుంపురం చెన్నారావుపేట, పాపయ్యపేట గ్రామాల్లో కొనసాగుతున్న ధాన్యం కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం కేంద్రాలు ఎలా నిర్వహిస్తున్నారు. ఎలాంటి ఏర్పాట్లు ఉన్నాయి. అలాగే రైతులు పడుతున్న ఇబ్బందులు వంటి అనేక విషయాలను అడిగి తెలుసుకున్నారు.



కాగా మండలంలోని జల్లి గ్రామ సమీపంలోని రైస్ మిల్లు వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ధాన్యం పొలాల నుండి కొనుగోలు కేంద్రాలకు చేరుకుందన్నారు. ఎక్కడ చూసిన ధాన్యం రాశులే అన్నాయన్నారు. మరోవైపు వాతావరణంలో మార్పులు అకాల వర్షాలు వస్తున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ క్రమంలో ధాన్యం సేకరణ కాంటాలు, వేగవంతం చేయాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కాంటాలు కాగానే ధాన్యాన్ని నేరుగా మిల్లులకు తరళించాలన్నారు. హమాలీ కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం తడువ కుండా తార్పలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రోజువారిగా ధాన్యం సేకరణ వివరాలు తెలుపాలన్నారు. దీనిపై ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సొసైటి చైర్మన్ మురహరి రవి, చెన్నారావుపేట, అమీనాబాద్ సొసైటీల సీఈవోలు చిట్టె రవి, పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం సమంజసం కాదు

ధర్మపురి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంగనబట్ల దినేష్ అన్నారు. ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలే అవుతుందని, అయినప్పటికీ ధర్మపురి క్షేత్రం తో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం లక్ష్మణ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ధర్మపురి క్షేత్ర ప్రజలు ప్రతి వేసవికాలం మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడేవారని, లక్ష్మణ్ కుమార్ చొరవతో నీటి సమస్య లేకుండా పోయిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో ఆర్భాటాలకు నిధులను ఖర్చు చేశారని, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మపురిలో రూ. 15 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల నరేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, సింహరాజు ప్రసాద్, అప్పం తిరుపతి, గంజాయిల చంద్రకాంత్, మొగిలి, ఆశెట్టి శ్రీనివాస్, సుముక్ ,గాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపణలు అర్ధరహితం

–ఎండపల్లి, వెల్గటూర్ మండలాల బారాస అధ్యక్షులు

సింహాచలం జగన్, రామచందర్ గౌడ్.

ఎండపల్లి ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన ఆరోపణలు అర్ధరహితమని ఉమ్మడి వెల్గటూర్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు సింహాచలం జగన్, రామచంద్ర గౌడ్ అన్నారు. పార్టీ నాయకులతో కలిసి వారు ఆదివారం రాజారాంపల్లి లోని ఎస్సార్ కళ్యాణమండపం లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ధర్మపురి అభివృద్ధి ప్రదాత కొప్పుల ఈశ్వర్ పై లక్ష్మణ్ కుమార్ చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి ఈశ్వర్ పై విమర్శలు పక్కనపెట్టి ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చానని, జీవోలు వచ్చాయని ప్రకటించడం మినహా ఆయన చేసిందేమీ లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను లక్ష్మణ్ కుమార్ ఎందుకు పూర్తి చేయించడం లేదని వారు ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత సంవత్సరం లోకి సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు, డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్, ఏర్పాటు బస్సు డిపో ఏర్పాటు లక్ష్మణ్ కుమార్ ఎందుకు ఏర్పాటుచేయించ లేదని ఆయన ప్రశ్నించారు. ఇకనైనా మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పై లక్ష్మణ్ కుమార్ విమర్శలు చేయడం మానుకొని హుందాగా వ్యవహరించాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సభ్యులు గాజుల మల్లేశం, ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు పదిదేం వెంకటేష్, గాదం భాస్కర్ మెరుగు జానీ, కొప్పుల సురేష్ మూగల సత్యం, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు అందక అల్లాడుతున్న గ్రామ ప్రజలు

మిర్యాలగూడ - ప్రభాతవార్త:



వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ అనేకసార్లు ఆదేశాలు జారీ చేశారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధి లోని ఆమనగల్లు గ్రామంలో గత 2 నెలలుగా మిషన్ భగీరథ త్రాగునీళ్లు రావడంలేదని గ్రామానికి చెందిన మెరుగు జానీ పంచాయతీ కార్యదర్శి కి ఏప్రిల్ 28వ తారీఖు నాడు వినతి పత్రం అందించి సమస్య పరిష్కరించాలని కోరిన ఫలితం లేకపోవడంతో ఎంపీడీవో ను సంప్రదించి మిషన్ భగీరథ త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిరక్ష్యం చేస్తున్నారు. పక్క బజారుకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది...త్రాగునీటి అంతర్గత సరఫరాలో ఉన్న సమస్యను పరిష్కరించి ఉన్నతాధికారులు కలెక్టర్ వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీళ్లు అందించాలని నిరక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రహదారి పై అక్రమ నిర్మాణాలు:ఆమనగల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో 10 ఫీట్లు సీసీ రోడ్డు నిర్మిస్తే నాలుగు ఫీట్ల వరకు సీసీ రోడ్డుపై అక్రమంగా ప్రహరి గోడ,మెట్లు నిర్మించి కాలనీ , బజారు వాసుల వెహికల్స్ వెళ్లకుండా ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారనిగ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్థానికుడు మెరుగు జానీ మాట్లాడుతూ ఏండ్ల తరబడి వినియోగించిన బజారు సిమెంట్ రహదారిని ఆక్రమించి నిర్మాణం చెసి స్థానికంగా నడిచి వెళ్లే వారికి, వాహనదారులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. కార్యదర్శి స్పందించకపోవడంతో మండల ఎంపీఓ,ఎంపీడీవో, డి.ఎల్.పి.ఓ అధికారులకు సమాచారం ఇచ్చిన ఎటువంటి ఫలితం లేకపోయింది...సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని తొలగించాలని కోరారు. నెలలు గడుస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో సోమవారం నాడు కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*పెద్దవూర మే 18 ప్రభాతవార్త*

మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన వేముల వెంకటేశ్వర్లు వెంకటమ్మ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు శివ అంజలిలను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,సుంకిశాల తండా మాజీ సర్పంచ్ జ్యోతి రామకృష్ణ నాయక్, కొడుమూరు వెంకటరెడ్డి,చామల మధుసూదన్ రెడ్డి,అబ్దుల్ కరీం, గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,వల్లెపు వెంకటేశ్వర్లు, పోలోజు రమేష్ చారి,ఇస్రం లింగస్వామి,వైడిఆర్, బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, పాశం శ్రీనివాస రెడ్డి, వెంకన్న యాదవ్, పర్వేదుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి తాసిల్దారుగా నూతల హేమలత

.వేములపల్లి, మే 18ప్రభాత వార్త:

గతంలో వేములపల్లి మండల తహసిల్దారుగా పనిచేసినటువంటి పుష్పలత నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కు బదిలీ కావడంతో, ఆమె స్థానములో వేములపల్లి తాసిల్సారుగా హేవ ులత నల్గొండ జిల్లా కలెక్టరేట్ నుంచి వేములపల్లి తాసిల్దార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సం దర్భ ంగా ఆమె మాట ్లాడుతూ, ప్రబ ుత్వ రికార్డులను పరిశీలించి వాస ్తవంగా ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి భూమాత కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరికీ తమ తమ భూములు పట్టాలు చేయించుకోగలరని ఆమె కోరారు. వేములపల్లి తాసిల్దారుగా శనివారం బహు నూతల హేమలత బాధ్యతలు చేపట్టారు. గతంలో వేములపల్లి మండల తహసిల్దారుగా పనిచేసినటువంటి పుష్పలత నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కు బదిలీ కావడంతో, ఆమె స్థానములో వేములపల్లి తాసిల్సారుగా హేమలత నల్గొండ జిల్లా కలెక్టరేట్ నుంచి వేములపల్లి తాసిల్దార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ రికార్డులను పరిశీలించి వాస్తవంగా ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి భూమాత కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరికీ తమ తమ భూములు పట్టాలు చేయించుకోగలరని ఆమె కోరారు

# ధర్మపురి వార్త



## ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షుడిగా వేముల నరేష్

ధర్మపురి, ప్రభాతవార్త:



ఆర్.ఎం.పి, పిఎంపి అసోసియేషన్ ధర్మపురి మండల శాఖ కార్యవర్గానికి ఆదివారం ఎన్నికలు నిర్వహించగా ధర్మపురికి చెందిన వేముల నరేష్ విజయం సాధించాడు. అధ్యక్ష పదవి కోసం వేముల నరేష్, మామిడాల రవీందర్ లు పోటీ పడగా నరేష్ విజయం సాధించాడు. అలాగే ప్రధాన కార్యదర్శిగా కొండేటి నరేష్, కోశాధికారిగా కడారి గంగాధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఆర్ఎంపీ,పీ ఎంపీ వైద్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అలనేని రాజేశ్వర్ రెడ్డి, కోశాధికారి కంది చంద్రశేఖర్ రావు, జోనల్ అధికారి ప్రతినిధి కుసుమ శంకర్ , తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త:



వైశాఖమాసం ఆదివారం పర్వదినం పురస్కరించుకొని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో దేవాలయంలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కనిపించింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సతీమణి కొప్పుల స్నేహలత

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలో పలు వివాహా కార్యక్రమాలలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి కొప్పుల స్నేహలత హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు వీరి వెంట బారాస మండల అధ్యక్షులు సింహాచలం జగన్, మండల నేతలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్రహారం హనుమాన్ ఆలయంలో అభివృద్ధి పనులకు భూమి పూజ

## పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లోని శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణలో 31 లక్షలతో ప్రాకార గోడ మరియు అర్చి నిర్మాణనికి శంకుస్థాపన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు , జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లా తో కలిసి భూమి పూజ నిర్వహించారుఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ 31 లక్షలతో అగ్రహారం అంజన్న సన్నిధిలో ప్రాకార గోడ, అర్చీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందనీ,వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ గా వస్తుందని అన్నారువేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, పట్టణాభివృద్ధి, శ్రీ జోడఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోతున్నామని,భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష ్యంగా ఆలయాల అభివృద్ధి చేయడం జరుగుతోందనీ,అంజన్న ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నూతన గ్రనేట్ వేయాలని నిర్ణయించ్నడ జరిగిందనీరానున్న రోజుల్లో దశలవారీగా ఆంజనేయ స్వామి వారి ఆలయం అభివృద్ధి చేయడం జరుగుతుందనీ అన్నారు అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయాలను కూడా అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని తెలిపారు,ఇటీవల నాంపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి కల్యాణనికి వెళ్ళినప్పుడు మూడు అంతస్తుల గోపురం కావాలని వారు కోరారు. నిత్వరలోనే స్వామివారి సన్నిధిలో మూడంతస్తుల గోపురం నిర్మాణం చేసుకుందమని అన్నారు. మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం నిర్మించాలని నిర్ణయించడం జరిగిందనీ రాష్ట్ర ప్రభుత్వం దేవాల యాల్లో మెరుగైన వసతులు కల్పిం చడం లక్ష ్యంగా అన్ని ఆలయాలను అభివృద్ధి చేయడం జరుగుతుందనీ, 150 పై చిలుకు కోట్ల రూపాయలతో వేములవాడ ఆలయ, పట్టణ అభివృద్ధి చేస్తున్నమని అన్నారు.ఇప్పటికే 47 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ కబడి ఉన్నవనీ,స్వామి వారి సన్నిధిలో అన్నదాన సత్రం, 76 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందనీ, అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నమని అన్నారు

# ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

## వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం కొళ్లమద్ది గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్ఠ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున భక్తులు ప్రతిష్ఠ మహోత్స వంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము గ్రామంలోని పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఆయన వెంట కిడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్రావు, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య లతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మెగా జాబ్ మేళా

గోదావరిఖని, ప్రభాతవార్త:







నిరుద్యోగ యువ తకు ఉద్యోగాల కల్ప నకు సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వ హిస్తున్నట్లు సింగ రేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్, రామగుండం ఎమ్మెల్యే తెలిపారు.

సింగరేణి ఆధ్వర్యంలో గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో మెగా జాబ్ మేళాను ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా సింగరేణి సిఅండ్ ఎండి ఎన్.బలరాం నాయక్, రామ గుండం ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వ సలహాదారు హర్కార వేణు గోపాల్ రావు, డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, కె.వెంకటేశ్వర్లు, కె.రాజ్‌కుమార్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజల్వన చేసి మెగా జాబ్ మేళాను ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నిరుద్యోగ యువతకు ఇదోక చక్కటి అవకాశం అని, దూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాల కోసం తిరిగే అవసరం లేకుండా ఉన్న ఊరిలో చదువుకు తగిన అవకాశాలు దొరకటం ఒక అదృష్టమని తెలిపారు. ఈ జాబ్ మేళాకు యువత ఎంతో ఉత్సాహంగా ఉదయం 6 గంటల నుండే ఇంటర్వూలకు హాజరయ్యారని తెలిపారు. 8వేల పైచిలుకు నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో పాల్గొనగా, హైదరాబాద్‌కు చెందిన 100 ప్రైవేట్ కంపెనీలో ఈ మెగా జాబ్ మేళాలో ఇంటర్వ్యూల ద్వారా 3వేల మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నాయి. తదనంతరం సెలెక్ట్ అయిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఉద్యోగ ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు కె.రాజ్‌కుమార్, సదానందం, సిఎంఓఎఐ జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, హెచ్ఆర్‌డి జిఎం రగుపతి, రామగుండం రీజియన్ జిఎంలు డి.లలిత్ కుమార్, సుధాకర్ రావు, బండి వెంకటయ్య, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ తదితరులున్నారు.

# వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్

చందుర్తి మే 18 ప్రభాతవార్త:



చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గుంటుకు అనీల్ సాగరిక వివాహ వేడుకలు ఆదివారం రాత్రి వేములవాడ పట్టణంలో జరగగా వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాజీ జెడ్పిటిసిలు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు మ్యాకల గణేష్, రహీమ్,ముస్కు ముకుంద రెడ్డి,అంచ రాం రెడ్డి, గోట్టే ప్రభాకర్, బాణాల రవీందర్ రెడ్డి, సంతపురి బాలు, ధర్మపురి శ్రీనివాస్, వట్టిమల రవి, వేణు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులకు, రైతులకు సౌకర్యాలు కల్పిస్తాం

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సిరిసిల్లలో మానేరు రైతు బజార్ జిల్లా గ్రంథాలయం పరిశీలన**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

సిరిసిల్ల లోని చిరు వ్యాపారులకు , రైతు బజారులో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు . సిరిసిల్ల పట్టణంలోని రైతు బజార్ ను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ పరిశీలించారు. రైతులు, కూరగాయల విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా షెడ్లు నిర్మిస్తానమని, కనీస వసతులు కల్పిస్తామని తెలిపారు.జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలసిరిసిల్ల పట్టణంలోని గ్రంథాలయం ఆవరణలో మహాత్మా శ్రీ జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, తదితరులు పరిశీలించారు.స్టేడియం నిర్మాణానికి చర్యలు సిరిసిల్లలోని క్రికెట్ క్రీడాకారులు, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల మానేరు వాగు సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మానేరు ఆవరణలోని స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ విప్ బ్యాటింగ్ చేయగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ బౌలింగ్ చేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సిరిసిల్ల మానేరు వాగు సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, ఆర్డీఓ వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వెంగళ లక్షీ ్మ నర్సు , ఎల్ల లక్షీ ్మనారాయణ, శ్రీకాంత్, గోలి వెంకటరమణ నాయకులు తదితరులు పాల్గొన్నారు



